జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php


ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 135 | హైదరాబాద్, మార్చి 07 సోమవారం 2022 | 8 పేజీలు | వెల: 5.00




## ఏడాదిన్నర ముందే...
# రాజకీయ వేడి..!


హైదరాబాద్, మార్చి 5, :ఎండా కాలం రానే లేదు.. ఇంకా వేడి పెరగనే లేదు.. వేసవి సీజన్ ప్రారంభానికి ముందే విపక్షాలు స్వరం పెంచటంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎన్నికలకు ఏడాదిన్నర సమయం ఉండగానే.. మాటల తూటాలు పేలుతున్నాయి. ఎన్నికలను తలపించేలా.. విమర్శలు, ఆరోపణలతో ఒకరిపై ఒకరు మాటలతో ఎదురుదాడి చేసుకుంటున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, వారి బంధువుల అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు, దందాలు, బినామీ కాంట్రాక్టలపై ప్రతిపక్ష నాయకులు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. అధికార పార్టీని అంతర్మథనంలో పడేయగా.. ఆత్మరక్షణగా ఎదురుదాడి చేస్తున్నారు. బహిరంగ చర్చకు సవాళ్ల, ప్రతి సవాళ్ల విసురుకుంటున్నా.. విమర్శలు, ఆరోపణలకే పరిమితమవుతున్నారు. టీఆర్ఎస్-కాంగ్రెస్, టీఆర్ఎస్-బీజేపీ మధ్య పరస్పర విమర్శలతో మాటల యుద్ధం మొదలైంది.నిర్మల్ జిల్లాలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిపై.. ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు, ఆరోపణలతో ఒక్కసారిగా రాజకీయంగా హీట్ పెంచేశారు. మంత్రి అల్లోల, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు సర్కారు భూములను కబ్జా చేస్తున్నారని.. డీ-వన్ పట్టాల పేరుతో దందా చేస్తున్నారని ఆరోపణలు సంధించారు. 1500 ఎకరాల భూమిని కబ్జా చేశారని.. ఈ చిట్టా మొత్తం తన వద్ద ఉందన్నారు. నిర్మల్ చెరువుల కబ్జాలు, మంత్రి అండ చూసుకుని రెచ్చిపోతున్న క్యాడర్ అరాచకాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ అత్యాచార ఘటనపై ఏలేటి అటాక్ చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ భర్త దివ్య గార్డెన్ వద్ద ప్రభుత్వ భూములు కబ్జా చేశారని ఆరోపించారు. ప్యాకేజీ-28 రూ.700కోట్ల పనులను అర్హత లేని, బినామీ బోగస్ కంపెనీకి అప్పగించారని.. చనాక కొరటా పనులు తమ తమ్ముడికి ఇప్పించారని.. చేసిన పనులనే మళ్లీ చేయటం, పనులు చేయకుండానే బిల్లులు ఎత్తుతున్నారంటూ ఆరోపణలు చేశారు. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని.. నిరూపించకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. బహిరంగ చర్చకు సిద్ధమా.. అని సవాల్ విసిరారు. దీంతో మంత్రి అల్లోల కౌంటర్ ఇవ్వగా.. నిర్మల్‌లో కాంగ్రెస్ సభ అట్టర్ ఫ్లాఫ్ అయిందని, రెండు సార్లు జనం ఛీ కొట్టిన బుద్ధి రాలేదంటూ పేర్కొన్నారు. (మిగతా 2లో..)

# బడ్జెట్ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం..
## పలు బిల్లులు, ఆర్డినెన్స్ లపై చర్చ



హైదరాబాద్, : సంక్షేమమే ఎజెండాగా రూపొందించిన రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. సోమవారంనుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర మంత్రిమండలి సీఎం కేసీఆర్ అధ్యక్షతన శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రగతి భవన్‌లో ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. 2022-23 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించి ఆమోదించిన అనంతరం శాసనసభలో వ్యవహరించాల్సిన వ్యూహంతోపాటు, గవర్నర్ ప్రసంగం లేకుండా నిర్వహిస్తున్న సమావేశాల్లో తాజా పరిణామాలు, గవర్నర్ మీడియా ప్రకటన వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఈఎం కేసీఆర్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మంత్రివర్గానికి దిశానిర్దేశం చేశారు. రానున్న ఆర్థిక యేడాదిలో ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాలను వివరించేందుకు సిద్దంగా ఉండాలని సూచించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా దళితబంధు, పేదలకు ఇండ్ల నిర్మాణానికి సాయం, ఉద్యోగ భర్తీ వంటివాటితోపాటు ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలను సీఎం కేసీఆర్ మంత్రివర్గానికి వివరించినట్లు తెలిసింది. గవర్నర్ తమిళిసై తన ప్రసంగం లేకపోవడంపై లేవనెత్తిన అంశాలు, ఆమె వ్యక్తం చేసిన అసంతృప్తిపై కూడా మంత్రివర్గం చర్చించినట్లు సమాచారం. బడ్జెట్‌తోపాటు శాసనసభ, మండలిలలో ఆర్డినెన్స్‌ల స్థానంలో ప్రవేశపెట్టాల్సిన బిల్లులకు ఆమోదం తెలిపారు.

# స్పేస్ స్టేషన్ నుంచి మన హైదరాబాద్..
## అబ్బురపరుస్తున్న నాసా ఫొటోలు



హైదరాబాద్ : మన హైదరాబాద్ సిటీలో ఎన్నో అద్భుత కట్టడాలతో పాటు ఎన్నో వింతలు, విశేషాలకు కొదవేలేదు. గోల్కొండ లాంటి ఎత్తైన కట్టడాల నుంచి భాగ్యనగరాన్ని చూస్తుంటే కలిగే అనుభూతి మాటల్లో వర్ణించలేం. హైదరాబాద్ అందాలను డ్రోన్ల సాయంతో ఆకాశం నుంచి చిత్రీకరించిన వీడియోలు సోషల్‌మీడియాలో ఇప్పుడు వైరల్‌గా మారుతున్నాయి. వాటిని చూస్తుంటే మనం ఉన్న ఈ మహా నగరంలో ఇన్ని వింతలు, ఇంత అందం ఉందా? అన్న అనుభూతి కలగకమానదు. అలాంటి హైదరాబాద్ నగరం ఆకాశం నుంచి కొన్ని కిలోమీటర్ల దూరం నుంచి చూస్తే ఎలా ఉంటుంది.. స్పేస్ నుంచి హైదరాబాద్ వ్యూ ఎట్లుంటది అనే కలను నిజం చేస్తూ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం చూపించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి హైదరాబాద్ సిటీ లైట్లు ఎలా కనిపిస్తున్నాయనే చిత్రాన్ని నాసా తాజాగా విడుదల చేసింది. సిటీ లైట్లు నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ కనిపిస్తున్న ఈ ఫొటోను చూస్తుంటే ఎంతో అద్భుతంగా ఉందని చెప్పవచ్చు.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం తాజాగా నాలుగు ఫొటోలను తన అధికారిక ట్విటర్ అకౌంట్లో పోస్ట్ చేసింది. అందులో ఈజిప్ట్ నుంచి కైరో, సౌదీ అరేబియా నుంచి యాన్బు, ఇండియా నుంచి హైదరాబాద్, థాయిలాండ్ నుంచి బ్యాంకాక్ వంటి ఫొటోలున్నాయి.. వాటన్నింటినీ ట్విటర్లో పోస్ట్ చేసింది. వీటిలో అన్నింటికంటే రాత్రివేళ తీసిన హైదరాబాద్ నగరం ఫొటో విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇందులో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి రాత్రిపూట అనేక నగరాలకు సంబంధించిన 180 ఫొటోలు ఉన్నాయి. వాటిపై మీరూ ఓ లుక్కేయండి.

## కేటీఆర్ సవాల్‌ను స్వీకరిస్తున్నా..
# చర్చకు సిద్ధమా: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఏ రాష్ట్రంలోనైనా ఉంటే రాజీనామా చేస్తానని మంత్రి కేటీఆర్ సవాల్ చేశారని, ఆ సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కంటే ఛత్తీస్?ఘడ్‌లో మంచి పథకాలున్నాయని, రూ. 2500 మద్దతు ధరతో అక్కడి ప్రభుత్వం వరిని కొనుగోలు చేస్తుందని రేవంత్ పేర్కొన్నారు. వరి వేస్తే ఉరే అని టీఆర్ఎస్ ప్రభుత్వం అంటోందని, చర్చకు కేటీఆర్ సిద్ధమా..? అని ప్రశ్నించారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో మాట్లాడి కేటీఆర్‌ను తాను తీసుకెళ్తానని, మరి సిద్ధమా అని నిలదీశారు. 30 రోజుల సమయం ఇస్తున్నానని.. కేటీఆర్ స్పందించాలని రేవంత్ పిలుపు నిచ్చారు. ఈ బడ్జెట్ సమావేశాలకు ఓ ప్రత్యేకత ఉందని, కేసీఆర్‌కు ఇదే చివరి బడ్జెట్ అని, వచ్చే డిసెంబర్‌లో ఎన్నికలకు వెళ్తారని రేవంత్ రెడ్డి తెలిపారు.

# నేటితో ముగియనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలు




లక్నో: ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల చివరి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఆఖరి విడతలో ఆజంఘడ్, మావు, జౌన్‌పూర్, ఘాజీపూర్, చందౌలీ, వారణాసి, మీర్జాపూర్, బదోహి, సోన్‌భద్ర జిల్లాల్లోని 54 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. వీటిలో 11 షెడ్యూల్ కులాలు, 2 సీట్లు షెడ్యూల్ తెగలకు కేటాయించారు. 2.06కోట్ల మంది ఓటర్లు 613 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. ప్రధాని నరేంద్రమోడీ సొంత నియోజకవర్గమైన వారణాసిలో ఈ విడతలోనే పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రధాని రెండు రోజుల పాటు వారణాసిలోనే ఉండి ప్రచారం నిర్వహించారు. (మిగతా 3లో..)

# యాదాద్రిలో ఘనంగా ధ్వజారోహణం



యాదాద్రి: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ముక్కోటి దేవతలకు ఆహ్వానం పంపే ధ్వజారోహణాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట బ్రహ్మోత్సవాలకు వచ్చిన రుత్వికులకు ఆలయ ఈఓ గీతారెడ్డి, చైర్మన్ (మిగతా 2లో..)




# రాష్ట్రమంతా ఇరిగేటెడ్ కమాండ్ ఏరియా..



హైదరాబాద్ : రాష్ట్రంలోని అన్ని ప్రధాన వాగులు, వంకలను పునర్జీవింప చేయాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ ముందుకు వెళుతున్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు అనేక పెండింగ్ ప్రాజెక్టులు పూర్తవుతుండడంతో దాదాపు రాష్ట్రమంతటినీ ఇరిగేటెడ్ కమాండ్ ఏరియాగా మార్చాలని నిర్ణయించారు. రానున్న రెండేళ్లలో వాగులు, వంకల పునర్జీవ కార్యక్రమాన్ని 100శాతం పూర్తి చేయాలని తెలంగాణ నీటిపారుదలశాఖకు లక్ష్యం విధించారు. వాగుల పునర్జీవ పథకంలో భాగంగా ముందుగా ప్రాజెక్టుల నుంచి ఆయకట్టుకు సాగునీరు అందిస్తారు. ఆయకట్టు పొలాల నుంచి వచ్చే నీరు (పడవాటి) నీరు వృథాగా పోకుండా తిరిగి వాగుల్లో చేరేవిధంగా చర్యలు తీసుకుంటారు. దీంతో వాగులు పునర్జీవం చెంది భూగర్భ జలాలు రీచార్జ్ కావటంతోపాటు అనేక రకాలుగా గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలకు వినియోగం కానున్నాయి.సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వాగుల పునర్జీవంపై రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇప్పటికే విస్తృత అధ్యయనాన్ని నిర్వహించింది. సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులతోపాటు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ఉపగ్రహ చిత్రాల సహకారం కూడా తీసుకుంది. ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానానికి ఉన్న అవకాశాలను మ్యాప్ చేసి క్షేత్రస్థాయిలోని సాగునీటిశాఖ ఇంజనీర్లకు అందజేశారు. ప్రతీ మండలానికి ఒక ఇరిగేషన్ చిత్రపటాన్ని రూపొందించి క్షేత్రస్థాయి ఇంజనీర్లకు అప్పజెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని నదులన్నింటిని 8 స్థాయిల్లో వర్గీకరించారు. 4 నుంచి 8 నీటి ప్రవాహాలు కలిసే వాగును పెద్దవాగుగా పరిగణిస్తున్నారు. ఇలాంటివి రాష్ట్రంలో 683 ఉండగావాటి పొడవు 12, 183 కిలోమీటర్లు ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. వీటిపై అనువైనచోట్ల చెక్‌డ్యాంలను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 1200 చెక్ డ్యాంలను నిర్మించగా మరో 3వేల చెక్ డ్యాంలను రానున్న ఒకటి, రెండేళ్లలో నిర్మించనున్నారు.

# ఏడాదిన్నర ముందే...

# రాజకీయ వేడి..!

(మొదటి పేజీ తరువాయి)

మంచిర్యాలలో నగా కాంగ్రెస్-టీఆర్ఎస్ మధ్య కౌంటర్, ఎన్‌కౌంటర్ జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. నడిపెల్లి పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టారని, ఆ డబ్బులు ఎక్కడివని, తన వద్ద మొత్తం చిట్టా ఉందని కొక్కిరాల విమర్శించారు. దీంతో కొక్కిరాల భూకబ్జా కోరని, పెద్ద ఎత్తున అప్పులు చేశారని నడిపెల్లి కౌంటర్ అటాక్ చేశారు. దీంతో ఆస్తులు, అప్పులు, భూకబ్జాలు, దందాలపై ఇద్దరి మధ్య వాగ్వావాదం తారాస్థాయికి చేరగా.. తాను చర్చకు సిద్ధమని సమయం, ఎక్కడ చర్చ చేద్దామో..? చెప్పాలంటూ కొక్కిరాల సవాల్ విసిరారు. మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అనుచరులతో సపర్యలు చేయించుకుంటారని.. ఎమ్మెల్యే దివాకర్ రావు కుమారుడు విజిత్ రావు చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం లేపాయి. కాంగ్రెస్ మహిళా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించటంతో.. కాంగ్రెస్-టీఆర్ఎస్ మధ్య తోపులాట, ఉద్రిక్తతకు దారితీసింది. ఆదిలాబాద్ నియోజకవర్గంలో టీఆర్ఎస్-బీజేపీ మధ్య వార్ నడుస్తోంది. ఆర్వోబీ నిధులను కేంద్రం ఇచ్చినా.. రాష్ట్రం ఇవ్వటం లేదని బీజేపీ విమర్శలు చేయటంతో పంచాయతీ మొదలైంది. రాష్ట్ర వాటా నిధుల కోసం మున్సిపల్ చైర్ పర్సన్ రాజీనామా అస్త్రం సంధించారు. నిధులు వచ్చాక ఎమ్మెల్యే జోగు రామన్న.. బీజేపీపై సీసీఐ తెరిపించాలని ఎదురుదాడికి దిగింది. అఖిలపక్షం ఏర్పాటు చేసి.. సీసీఐ సాధన సమితి పేరుతో దీక్షలు, ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారు. జైనథ్ మండలం యాపల్ గూడలో రేణుకా సిమెంట్ ఫ్యాక్టరీ సంగతి ఏంటనీ.. బీజేపీ నాయకురాలు చిట్యాల సుహాసినిరెడ్డి తెరపైకి తెచ్చారు. సెల్ఫీ విత్ ఫెయిల్యూర్ ఎమ్మెల్యే అంటూ సుహాసినిరెడ్డి ప్రజా సమస్యలపై పోరుబాట పట్టారు. నూవర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభోత్సవం రెండు పార్టీల మధ్య రాజకీయ ఆధిపత్యానికి వేదికగా మారింది. టీఆర్ఎస్ కౌన్సిలర్లు, వారి కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే అనుచరులు భూ కబ్జాలు, ఇల్లీగల్ దందాలపై బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యాలయానికి ఇచ్చిన భూమిని అమ్ముకున్నావని, నువ్వు పార్టీలో ఉండేది తెలియదు.. బీఎస్పీలో కలిసేది తెలియదంటూ పాయల్ శంకర్‌పై ఎమ్మెల్యే జోగు రామన్న కౌంటర్ ఇచ్చారు. సెకండ్ ఎపిసోడ్ ఉంటుందని ఎమ్మెల్యే ప్రకటనతో సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇలా ప్రజాప్రతినిధులు, కీలక నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలు చేసుకుంటున్నారు. మీ చిట్టా మా వద్ద ఉందంటే.. మీ సంగతి మాకు తెలుసంటూ.. ఒకరిపై ఒకరు సవాళ్లు ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. పూర్తి ఆధారాలున్నాయని.. బహిరంగ చర్చకు సిద్ధమా.. నిరూపించకుంటే రాజీనామాలు, రాజకీయ సన్యాసం తీసుకుంటామని తొడలు కొట్టుకుంటున్నారు. మాటల తూటాలు పేలుతున్నా.. ఆధారాలతో విపక్ష నేతలు బయటకు రావటం లేదు. తాము నిజాయితీ పరులమని, మేమేంటో ప్రజలకు తెలుసంటూ.. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాటలు చెప్పి దాట వేస్తున్నారు. అవినీతి, అక్రమాల చిట్టాలు బయట పెడితేనే.. ప్రజలకు అసలు విషయం తెలిసేది. వచ్చే ఎన్నికల్లో ఎవరు అవినీతి పరులు, ఎవరు నిజాయితీ పరులో తేల్చుకుని ఓట్లు వేస్తామని జనం ఎదురు చూస్తున్నారు.

## పాఠ్య ప్రణాళికగా అంబేద్కర్ జీవితాన్ని చేర్చిన ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియ జేసిన పార్స్ కేంద్ర కన్వీనర్ డా.కటికల శివ భాగ్యారావు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :రాజ్యాంగ నిర్మాత బహుజనుల ఆరాధ్య దైవం డాక్టర్ భీంరావు అంబేద్కర్ జీవిత చరిత్రను ఒక పాఠ్యాంశంగా ఆరవ తరగతి, తొమ్మిదవ తరగతి లో చేర్చిన ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ధన్యవాదాలు తెలియజేశారు స్నేహా సంస్థల చైర్మన్,పార్స్ కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. దేశ వ్యాప్తంగా బహుజనులు కేజ్రీవాల్ కు అభినందనలు తెలియజేస్తున్నారన్నారు.అంబేద్కర్ 61వ వర్ధంతి ని పురస్కరించుకుని అంబేద్కర్ జీవితంపై ఒక పుస్తకాన్ని ఆవిష్కరించిన కేజ్రీవాల్ అంబేద్కర్ ను ఒక సామాజిక వర్గానికే పరిమితం చేస్తున్నారని,బహుజనులందరి గురించి,సమాజానికి ఆయన చేసిన మంచిని తగ్గించి చూపినట్లు కేజ్రీవాల్ తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఆర్ బి ఐ ఏర్పాటు లో ,హిందూకోడ్ బిల్లులో మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో,రైతుల సంక్షేమానికి పాటుపడడంలో అంబేద్కర్ కృషి అనన్యం అని అన్నారు.భవిష్యత్ తరంలో ప్రతీ ఒక్కరికి అంబేద్కర్ గురించి తెలియజేయడం మన ధర్మం అని అన్నారు. పటేల్ దేశాన్ని ఐక్యం చేయడానికి కృషి చేయగా,అంబేద్కర్ దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి రాజ్యాంగాన్ని రచించారన్నారు.ఢిల్లీ లో చేర్చిన విధంగానే మన రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే కాకుండా, ప్రైవేట్ పాఠశాలలు కూడా అంబేద్కర్ జీవితాన్ని పాఠ్య ప్రణాళికలో చేర్చే విధంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వం కృషి చేస్తుందని,పాఠ్యాంశాలలో మన బహుజన నాయకుల చరిత్రలు తెలియజేసేలా మాస్టర్ కీ (అంబేద్కర్ టివి) వారు “ మీలో ఎవరు లెజెండ్ బహుజన్. ప్రశ్న మాది లక్ష మీది “ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?

### డి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అనంత జిల్లా కమిటీ

ఎంతో ప్రతిష్టాత్మకంగా త్వరలో లాంచ్ చెయబోతున్న ‘మీలో ఎవరు లెజెండ్ బహుజన ‘ కార్యక్రమం కోసం వివిధ జిల్లాలలో స్థానికంగా వున్న విభిన్న వర్గ ప్రముఖులచే కమిటీల నిర్మాణం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో భాగంగా అనంతపురం జిల్లా విభాగానికి విభిన్నరంగ ప్రముఖులచే కమిటీని ఇటీవలే ఏర్పాటు చేయడం జరిగింది.ఇందుకు స్నేహాక్లబ్ పూర్వ గవర్నర్ గా ఎంతో చక్కగా బాధ్యతలు నిర్వహించిన డి కృష్ణమూర్తి గారి చొరవతో ప్రముఖులచే ఈ కమిటీ నిర్మాణం చేసినందుకు నేషనల్ చైర్మన్ డాక్టర్ శివభాగ్యరవు ప్రత్యేకంగా అభినందించారు. ఎంతో శ్రద్ధ తీసుకుని, పార్స్ ఆశయాలమేరకు అన్నివర్గాల వారిని ఈ కార్యక్రమం లో భాగస్వాముల్ని చేశారు. కమిటీ సభ్యులుగా తమ ఆమోదం తెలిపిన పెద్దలు, ప్రముఖులు అందరికీ నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివ భాగ్య రావు బహుజన ధన్యవాదములు తెలిపారు.

నూతనంగా ఎంపికైన కమిటీ

**“మీలో ఎవరు లెజెండ్ బహుజన’ అనంతపురం జిల్లా నూతన కమిటీ సభ్యులు**

Sn.D. కృష్ణ మూర్తి , స్నేహ క్లబ్ పార్స్ గవర్నర్ , ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ , అనంతపురం జిల్లా .

**ప్రోగ్రాం కమిటీ మెంబెర్స్**

డా. పతికి రమేష్ నారాయణ, విశ్రాంతప్రిన్సిపాల్, తరిమెల అమర్నాథ్ రెడ్డి, మానవత కన్వీనర్ ,డా.ప్రసూన - ప్రముఖ వైద్యులు, ఎస్.శ్రీహరి మూర్తి, పాత్రికేయులు, బోస్ (ఎన్జీవో), మధురిమ- లెక్చరర్ జెఎన్టీయు, శ్రీమతి అపర్ణ , విద్యాసంస్థల భాగస్వామి ,గోసాల నారాయణస్వామి, విద్యారంగం ,డా.గిరిధర్ రాయ్, విశ్రాంతగురుకుల్ ప్రిన్సిపాల్,ఎం.అయూబ్,బ్యాంకు ఉన్నతధికారి,శ్రీమతి గీతలక్ష్మి , విద్యాసంస్థలు ,గంగప్ప , AD, RDT, జి. అదిశేషయ్య విశ్రాంత ఎమ్మార్వో ,తానీషా, సోషల్ వర్కర్ ,జి. మల్లికార్జున నాయక్ జాగర్లపూడి శ్యామసుందర శాస్త్రీ.

విభిన్న రంగాల, విద్యా వైద్య సామజిక ఇతర రంగాల ప్రముఖులచే ప్రతిష్టత్మాకంగా అనంతపురం జిల్లా కమిటీ ఎంపికలో ప్రముఖ పాత్ర వహించిన డి కృష్ణమూర్తిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగ పార్క్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు బహుజన కమిటీ వారి సహకారంతో కార్యక్రమం విజయవంతం చేయాలని ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్క జిల్లా నుంచి ఇదే రకమైనటువంటి స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## దేశ రక్షణ కోసం భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

### ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తుంటే అర్బన్ నక్సలైట్ అంటున్నారు

### యువత చేతిలో రాజ్యాధికారం ఉంటేనే అభివృద్ధి

### రాజ్యాంగ లక్ష్యాల సాధనే లక్ష్యంగా సమాజ్వాది పార్టీ పనిచేస్తుంది

### ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి



మంచిర్యాల బ్యూరో, మార్చి 6, ప్రజా పాలన : దేశ రక్షణ కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సామాజ్ వాది పార్టీ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ లక్ష్యాలను సాధించే లక్ష్యంగా బహుజన్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. యువత చేతిలో రాజ్యాధికారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నరు. నేటి పాలకులు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తున్నారని ,ఐతే రాజ్యంగాన్ని మార్చడం ఎవరితరం కాదని అన్నారు. రాజ్యాంగం అమలయ్యేలా పాలకులు నడుచుకోవాలని పేర్కొన్నారు . అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం కల్పిస్తూ , రైతుల , సామాజిక వర్గాల, స్త్రీ ల ఉద్యమాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగాన్ని మార్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటిస్తే, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మన్మధర్మ రరాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ కులం పేరుతో, మతం పేరుతో సమాజాన్ని ముక్కలు ముక్కలుగా విభజించి అరాచకాలను సృష్టిస్తుందని అన్నారు.

**జిల్లా అధ్యక్షుడు గా కాలువ శ్రీనివాస్**

సమాజ్వది పార్టీ జిల్లా అధ్యక్షుడు గా జన్నారం మండలానికి చెందిన కాలువ శ్రీనివాస్ ను నియమించారు. ఈమేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి నియమాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యాభై మంది యువకులు పార్టీలో చేరగ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి అక్కల బాబు గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రిజ్వాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో 25 గొర్రెలు మృతి



ఖమ్మం:చింతకాని మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన గొర్రెల కాపర్లు కు కు సంబంధించిన సుమారు 25 గొర్రెలు మున్నేరు లో మేతకు వెళ్లి ఏటి పైన అక్రమంగా ఏర్పాటుచేసిన వ్యవసాయ విద్యుత్ మోటార్ కు కరెంటు రావడంతో మొత్తం గొర్రెలు కరెంట్ షాక్ తో మరణించడం జరిగింది. గొర్రెల కాపరులకు తగిన న్యాయం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

## ఎస్సీ ఉప కులాలను ఆదుకోవాలంటూ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు వినతిపత్రం సమర్పించిన ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి...



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఈ బడ్జెట్లోనే రెండువేల కోట్లు కేటాయించాలని, గత కొన్ని రోజులుగా పోరాడుతున్న ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్ ని కలిసి తమ సమస్యలు తీర్చాలని వినతిపత్రం సమర్పించారు.రాష్ట్రంలో ఎస్సి ఉపకులాల పరిస్థితి దయనీయంగా మారిందని,దళితులలో అత్యంత వెనుకబడిన ఎస్సి ఉపకులాలను సర్కారు పట్టించుకోవడం లేదని “ఎస్సి ఉపకులాల హక్కుల పోరాట సమితి” నాయకులు డాక్టర్ విజయ్ కుమార్ మాదాసి కురువ,కళ్యాణ్ సాయిబాబా,తులసి దాస్ గైక్వాడ్ తదితరులు మంత్రి కి విజ్ఞప్తి చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం ఎస్సీ ఉపకులాల జనాభా సుమారు 22 లక్షలు అనగా ఈ రాష్ట్ర జనాభాలో 6 శాతం ఉన్నప్పటికీ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఈ నాటికి కుడా ఈకులాల బ్రతుకులు దుర్భరంగా ఉన్నాయి.ఎస్సీ కులాలలో మాల,మాదిగ కులాలు కాకుండా మిగతా 57 ఉపకులాలు ఉన్నాయి వీటిలో ముఖ్యంగా మోచి ,బైండ్ల ,హొలీయదాసరి, గోసంగి,మాస్టిన్,చిందు,మాంగ్,డక్కలి, సమగర, మాలజంగం, మాలదాసరి, మాదిగజంగం, బేడబుడగజంగం, మితల్‌అయ్యవార్లు, నేతకాని,మాదాసికురువ, మహర్, పాకీ, బేగరి,దోంబర, మన్నే మొదలైన కులాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటూ నేటికి భిక్షాటన చేస్తూ, అంగళ్లలో చిరువ్యాపారాలు చేసుకుంటూ,చెప్పులు కుట్టుకుంటూ, గ్రామదేవతల పూజారులుగా ఉంటూ, వీధినాటకాలు, వీధిసర్కస్, యక్షగానాలు చేసుకుంటూ ఉపాధికరువై ఊరూరు తిరుగుతూ సంచార జీవనం చేస్తూ, విద్య, ఉద్యోగ,రాజకీయ పరంగా దళితులకు అందే ఎలాంటి ప్రభుత్వ ప్రయోజనాలు పొందకుండా గతప్రభుత్వాల నుండి నేటి పాలకుల వరకు వారినిర్లక్ష్యం కారణంగా ఎస్సి ఉపకులాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురైతున్నారన్నారు.మంత్రి ని కలిసిన వారిలో డాక్టర్ విజయ్ కుమార్ మాదాసి కురువ,కళ్యాణ్ సాయిబాబా,తులసి దాస్ గైక్వాడ్ లతో పాటు ఎస్సీ ఉప కులాల నాయకులు పాల్గొన్నారు.

## బట్టి చొరవతో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..



ఎర్రుపాలెం మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి:ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఆదివారం మధ్యాహ్నం ఎర్రుపాలెం మండలం లోని రాజుల దేవరపాడు గ్రామాలకు చెందిన ఐదు మంది లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. అనంతరం వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భట్టి విక్రమార్క మండల ప్రజానీకానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఇంకా ఏమైనా అప్లికేషన్లు ఉంటే అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, నాయకులు కంచర్ల వెంకట నరసయ్య,దేవరకొండ శ్రీనివాసరావు, సూరంశెట్టి రాజేష్,నందిగం శామ్ తదితరులు పాల్గొన్నారు.రాజులదేవరపాడు వేమిరెడ్డి వెంకట్ రెడ్డి రూ: 42000, ఎర్రుపాలెం శ్యాం సుందర్ రావు రూ:15000, వెంకటేశ్వరరావు రూ:36000 నాగమల్లేశ్వరరావు రూ:22500, శకుంతల రూ:21000.

## యాదాద్రిలో ఘనంగా ధ్వజారోహణం

(మొదటి పేజీ తరువాయి)

బి.నరసింహమూర్తి దీక్షా వస్త్రాలను సమర్పించారు. సుదర్శన మూలమంత్రం, లక్ష్మీ మూలమంత్రాలు, జపాలు, పారాయణాల అనంతరం స్వామివారిని వివిధ పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించి పురప్పాటు సేవలో బాలాలయంలో ఊరేగించారు.తెల్లని వస్త్రంపై స్వామివారి వాహనమైన గరుత్మంతుని చిత్రాన్ని వేసి స్వామి, అమ్మవార్ల ఎదుట ప్రత్యేక పూజలు చేశారు. ఆ శ్వేత వస్త్రాన్ని ధ్వజస్తంభానికి అలంకరించి గరుత్మంతుని ఆవాహన చేశారు. గరుత్మంతునికి నైవేద్యంగా గరుడ ముద్దలను నివేదన చేసి ధ్వజస్తంభం ముందు ఎగురవేశారు. ఈ ముద్దలను ప్రసాదంగా స్వీకరిస్తే సౌభాగ్యం, సంతానప్రాప్తి కలుగుతుందనే విశ్వాసంతో భక్తులు తీసుకున్నారు. ఈ ప్రక్రియల అనంతరం బాలాలయంలో అగ్నిహోమం నిర్వహించారు.

## తారకరామారావు విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలన



ఖమ్మం: చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో త్వరలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఆవిష్కరణకు సిద్దంగా ఉన్న తెలుగువారి ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ కు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు శ్రీమతి కాట్రగడ్డ ప్రసూన గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం గారు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాళ్లూరి జీవన్ కుమార్ గారు,రాష్ట్ర మహిళా నాయకురాలు శ్రీమతి సూర్యదేవర లత గారు, తెలుగుయువత రాష్ట్ర నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్,జిల్లా,మండల నాయకులు.

## పి హెచ్ సి సెంటర్ ను సందర్శించిన దేవరకొండ కోటేశ్వరరావు



ఎర్రుపాలెం మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు పి హెచ్ సి సెంటర్ ని ఆదివారం నాడు బిజెపి దళిత మోక్ష అధికార ప్రతినిధి దేవరకొండ కోటేశ్వరరావు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీహెచ్సీ సెంటర్ కు కరెంటు సమస్య చాలా తీవ్రంగా ఉందని, ప్రసవం జరిగే సమయంలో కరెంటు వస్తూ పోతూ ఉంటుంది అని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి విన్నవించే దేమిటంటే బనిగండ్లపాడు పి హెచ్ సి సెంటర్ కు సపరేట్ గా కరెంటు ట్రాన్స్ఫార్మర్ ను ఇవ్వాల్సిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎర్రుపాలెం కరెంటు ఇన్చార్జి ఏఈ కి కూడా ఈ సమస్యను విన్నవించామని ఆయన తెలిపారు. సపరేట్ ట్రాన్స్ఫారం ఉంటే నిత్యం కరెంటు ఉండి ఎటువంటి సమస్యలు కూడా రావని, వ్యాక్సిన్లు కూడా ఫ్రిజ్ లో నిల్వ ఉంచడానికి సరిపోతుందని ఆయన పేర్కొన్నారు.

## తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



బెల్లంపల్లి మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో అరుణ హాస్పిటల్,హెల్త్ కేర్ హాస్పిటల్ వారి సహకారంతో తాండూరు మండల కేంద్రంలోని కర్నల ఘట్టం గ్రామంలో ఆదివారం నాడు ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ పాష తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు కు హాజరైన డాక్టర్ దాసరి యశ్వంత్ చంద్ర ,డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ తాజ్ బాబా సేవాసమితి ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో తాజ్ బాబా సేవాసమితి వ్యవస్థాపకులు ఉస్మాన్ పాషాతో కలిసి ఇలాంటి మరెన్నో వైద్య శిభిరాల్ని ఏర్పాటు పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు అందిస్తామని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పిన మాటను వారు గుర్తు చేస్తూ దేశానికి పల్లెటూర్లు పట్టుకొమ్మల లాంటివని అలాంటి పల్లెటూర్లు ఆరోగ్యంగా ఉంటే దేశం ఆరోగ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాకెష్,వెంకటేష్, షేక్ సద్దాం, వెంకటేష్, తాల్ల పెల్లి రమేష్, సంగం కిషోర్, విద్యాధర్ రావు,శ్రీనివాస్,మార్కెటింగ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## దళిత అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలి

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**




**కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాలు**

ఆసిఫాబాద్ జిల్లా మార్చి 06 (ప్రజాపాలన, ప్రతినిధి) : దళిత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని నాగర్ కర్నూల్ జిల్లా లో జరుగుతున్న కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆదివారం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుర్గం దినకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ సాక్షిగా దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తానని చెప్పి నేటికీ 3 శాతం కూడా దళితులకు భూమి ఇవ్వలేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పెండింగ్లో ఉన్నాయని, ఎలాంటి షరతులు లేకుండా దరఖాస్తు చేసుకున్నా ప్రతి ఒక్కరికి రుణాలు ఇవ్వాలని, దళితులందరికి దళిత బంధు పథకాన్ని ఇవ్వాలని, రాష్ట్రంలోని దళిత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

## బీసీ సంక్షేమ సంఘం మహిళ కార్యవర్గం ఎన్నిక

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**




ఆసిఫాబాద్ జిల్లా మార్చి 06 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం భవనంలో జిల్లా అధ్యక్షులు రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా మహిళా అధ్యక్షురాలు దిగదేతుల రాధిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమావేశంలో ఆసిఫాబాద్ మండల అధ్యక్షులుగా డి లలిత, ప్రధాన కార్యదర్శిగా కే రేణుక, లతోపాటు 11 మంది కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మరియు కాగజ్నగర్ అధ్యక్షురాలిగా చిప్ప మౌనిక ని నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సావిత్రిబాయి, ఝాన్సీ లక్ష్మీబాయి, చాకలి ఐలమ్మ ల, పోరాటం స్ఫూర్తితో హక్కులని సాధించుకోవాలన్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మహిళా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం, బాలేష్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, సుప్రజా, మారుతి పటేల్, మండల అధ్యక్షుడు కృష్ణ, పాల్గొన్నారు.

## మహిళా సమస్యలపై నిరంతరం పోరాటం




ఇబ్రహీంపట్నం మార్చి తేదీ6 ప్రజాపాలన ప్రతినిధి :అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఇబ్రహీంపట్నం మండల నూతన కమిటీ ని ఇబ్రహీంపట్నం లోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు విజయమ్మ, సుమలత లు మాట్లాడుతూ... మహిళా సమస్యలపై ఐద్వా సంఘం నిరంతరం దేశ వ్యాప్తంగా పోరాడుతుందని, మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, మహిళా హక్కులకై పోరాడుతుందని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాదని సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలపై ఇంకా దాడులు, అత్యాచారాలు,హత్యలు జరుగుతుండటం ప్రభుత్వాల




చేతగాని తనానికి నిదర్శనమన్నారు. అనంతరం ఐద్వా మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా పంది మున్నీ (పోల్కంపల్లి), కార్యదర్శిగా డి. ఇందిరా (కప్పపహాడ్)ఉపాధ్యక్షురాలుగా పి. స్వరూప, భాగ్యమ్మ, సునీత,సహాయ కార్యదర్శులుగా.. మమతా, స్వప్న, మమతామరో పది మందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాలు షఫీ ఉన్నీసా బేగం, రంగమ్మ, లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

## చించల్పేట్ లో ఘనంగా శ్రీ ఈదమ్మ జాతర ఉత్సవాలు

**చేవెల్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**





వికారాబాద్ బ్యూరో 06 మార్చి ప్రజాపాలన : గ్రామ దేవతలను భక్తిప్రపత్తులతో కొలిస్తే కొంగుబంగారంగా అండగా నిలుస్తారని చేవెల్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం నవాబ్ పేట్ మండల పరిధిలోని చించల్పేట్ గ్రామంలో పంచమ వర్ష శ్రీ ఈదమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇంటింటిలో తయారైన బోనాలను పోతురాజుల విన్యాసాలతో డప్పు వాయిద్యాలతో ప్రతి వీధి గుండా ఊరేగింపుగా ప్రధాన కూడలి వద్దకు చేరుకున్నారు. చేవెల్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇంటిలో తయారైన బోనం ముందు కత్తిపట్టి నృత్యంతో అలరించారు. ఎమ్మెల్యే ఇంటి నుండి బోనాల ఊరేగింపు శ్రీ ఈదమ్మ దేవాలయం వరకు ఊరేగింపు జనరంజకంగా సాగింది. శ్రీ ఈదమ్మ బోనాల జాతర ఉత్సవాలకు వికారాబాద్ పట్టణ ప్రముఖులు, నవాబ్ పేట్ మండల టిఆర్ఎస్ ప్రముఖులు, మొయినాబాద్ రాజకీయ నాయకులు తదితర టిఆర్ఎస్ నాయకుల తో పాటు చించల్పేట్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గోవిందు రాఘవయ్య, నారాయణమ్మల షష్టిపూర్తి వేడుక..



తల్లాడ, మార్చి 6 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, గ్రామ ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ అత్తా, మామ గార్లకు షష్టిపూర్తి వేడుక ఆదివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గోవిందు రాఘవయ్య, నారాయణమ్మల షష్టిపూర్తి వేడుక సందర్భంగా కుటుంబసభ్యులు సంతోషంగా ఆనందంగా గడిపారు. వారు ఇరువురు పూలదండలు మార్చుకొని పాత సాంప్రదాయాన్ని గుర్తు చేశారు. వారి కొడుకులు మనవళ్లు, మనవరాళ్లు చిన్నారులు, పెద్దలు అందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. వారి కుమారులు, కోడళు ్ళ గోవిందు నరసింహారావు భాగ్యమ్మ, శ్రీనివాసరావు (ట్రాక్టర్) విజయమ్మ, అప్పారావు లక్ష్మి, వెంకటేశ్వర్లు శివకుమారి వారి కుటుంబ సభ్యులు సంతోషంతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి రాఖీలు కట్టిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి సతీమణి కూతుర్లు



మేడిపల్లి, మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మహిళా బంధు కేసీఆర్ సంబరాల్లో భాగంగా మేడిపల్లి పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల అభ్యున్నతి కోసం అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి మహిళలను అన్నిరంగాలలో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి కృతజ్ఞతలు తెలియాజేస్తూ కేసీఆర్ చిత్రపటానికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి సతీమణి, కూతుర్లు, మహిళ కార్పొరేటర్లు రాఖీలు కట్టారు. అనంతరం కేసీఆర్ కు కృతజ్ఞతలు అంటూ మహిళా కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు, వార్డు కమిటీ సబ్యులు, మహిళలు పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కె. సుబాష్ నాయక్,మద్ది యుగేందర్ రెడ్డి,కౌడె పోచయ్య,బచ్చ రాజు,బీం రెడ్డి నవీన్ రెడ్డి,అమర్ సింగ్,బచ్చ రాజు, శారద ఈశ్వర్ రెడ్డి,కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్,అలువాల సరిత దేవేందర్ గౌడ్,బండి రమ్య సతీష్ గౌడ్,లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, బండారి మంజుల రవీందర్,బోదిగే స్వాతి కృష్ణ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు నజియా జావీద్ ఖాన్, చెరుకు వరలక్ష్మి, నాయకులు పప్పుల అంజి రెడ్డి,బండారి రవీందర్,బండి సతీష్,అలువాల దేవేందర్ గౌడ్,చెరుకు పెంటయ్య,రఘువర్ధన్ రెడ్డి, మల్లం వెంకటేష్, జావీద్ ఖాన్ మహిళా నాయకురాలు నిర్మల,అనురాధ, చందన తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ కార్మికులను శాలువాతో సత్కరించి ఉప సర్పంచ్ బూడిద నరసింహారెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి :మహిళ దినోత్సవం సందర్భంగా ఐటీ శాఖ మాత్యులు కే టి రామారావు ఇచ్చిన పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో నేడు మహిళ దినోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది,అందులో భాగంగా మొదటి రోజు గ్రామ పంచాయతీ సిబ్బందికి శాలువాతో సత్కరించటం జరిగింది,గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లోల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవం కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద నర్సింహ రెడ్డి,కో-ఆప్షన్ మెంబెర్లు పోరెడ్డి సురేందర్ రెడ్డి,మడుపు గోపాల్,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మడుపు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి బొడుసు వెంకటేష్, మరియు తెరాస నాయకులు జక్కుల జంగయ్య,నల్లోల రవీందర్,నరుకుడి శ్రీనివాస్,నరుకుడి ఆనంద్,మడుపు శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్



మేడిపల్లి, మార్చి 6 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్లోని శ్రీలక్ష్మీ నగర్ కాలనీలో 25 లక్షలతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేయర్ సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ డివిజన్లో వాటర్, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు లేకుండ చేయడమే తమ లక్ష్యం అని, అన్ని విధాలుగా డివిజన్ను అభివృద్ధి కోసం కృషి చేస్తూ, కార్పొరేషన్లో 4 వ డివిజన్ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆసర్ల బీరప్ప,స్థానిక నాయకులు,కాలనీ అధ్యక్షులు రాజశేఖర్, భిక్షపతి గౌడ్, మధు మోహన్, నాగేశ్వర్ నాయక్, శ్రీనివాస్, మదన్ యాదవ్, మల్లేష్ యాదవ్, మహిళలు, నిర్మల,రమణ, సత్య, శైలజ, చైతన్య, లక్ష్మి, ఆసర్ల తేజశ్విని, యూత్ నాయకులు అవినాష్,ప్రణయ్,రాహుల్, సందీప్, సాయి, పృద్విరాజ్, ప్రణయ్ కుమార్, చింటూ,ఇతర నాయకులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.


# బడ్జెట్ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం..

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ప్రధానంగా కరోనా ప్రతికూలతల ప్రభావం, రాష్ట్ర ఆర్థిక వ1ద్ధిరేటు, తలసరి, సంపద వృద్ధిలో తెలంగాణ ఎదిగిన తీరుపై మంత్రి మండలి చర్చించి, సమావేశాల్లో ప్రజలకు వీటిని వివరించేలా సిద్ధం కావలనే కోణంలో చర్చించినట్లు తెలిసింది. తగ్గిన గ్రాంట్లు, కేంద్ర సాయాలు, వితరణ నిధులు, పల్లె, పట్టణ ప్రగతి అమలుకు చర్యలు, ఇందుకు కేటాయించిన నిధులపై చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను, ప్రజా సంక్షేమ పథకాలు, ఇరిగేషన్, వ్యవసాయ రంగాలపై సీఎం కేసీఆర్ తన వైఖరిని వెల్లడించినట్లు తెలిసింది. ప్రధానంగా దళితబంధు పథకాన్ని నియో.వకర్గానికి 100మందికి అందించేలా తీసుకోవాల్సిన చర్యలపై పలు జాగ్రత్తలు సూచించినట్లు సమాచారం. వాస్తవిక రాబడులు, బడ్జెట్ ప్రతిపాదనలలో భారీగా అంతరాలు పేర్కొంటూ, లోటును పూడ్చేందుకు పన్నుల సహేతుక విధానాలు, తీసుకురానున్న పెంపుదలల వర్తింపు అంశాలను వెల్లడించినట్లు సమాచారం. పన్నుల పెంపు తోపాటు, భూముల విక్రయాలు, రుణాల వంటి అంశాలు చర్చించి ఆమోదించారు. సుమారు రూ. 2.60 లక్షలనుంచి రూ. 2.70 లక్షల కోట్ల నడుమ బడ్జెట్ ఉండనుందని తెలిసింది. టీఆర్ఎస్ ప్రముఖంగా ప్రస్తావించిన 2018 ఎన్నికల హామీగా పేర్కొన్న రైతు రుణమాఫీకి రూ. 24వేల కోట్లు అవసరమవుతాయని అంచనాలునా వేయగా, ఈ ఏడాది బడ్జెట్‌లో అంతేమొత్తంగా కేటాయింపులు చేస్తున్నారని తెలిసింది. సామాజిక పించన్లకుగానూ వయోపరిమితి అర్హత వయసును 57ఏళ్లకు తగ్గించడంతో అదనంగా 12 లక్షల మందికి ఈ పథకం వర్తించనుంది. దీంతో ఈ బడ్జెట్‌లో గత పద్దుకు అదనంగా రూ. 2500కోట్లను పెంచుతూ కేటాయిం పులు చేస్తున్నారు. రైతు బందుకు రూ. 18వేల కోట్లు, జీత భత్యాలకు రూ. 50వేల కోట్లు, సబ్సిడీలకు రూ. 20వేల కోట్లు, అప్పులపై వడ్డీలకు రూ. 15వేల కోట్లు, రైతు బీమా, ఉపకార వేతనాలు, ఆరోగ్యశ్రీ, కళ్యాణ లక్ష్మిలకు రూ. 19వేల కోట్లు, విద్యుత్ రాయితీలకు,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమానికి , విద్యకు, హోంశాఖకు, ఈ ఏడాదినుంచి అదనంగా పట్టణ ప్రగతికి రూ. 1500కోట్లు తప్పనిసరి కేటాయింపులతో జరిగిన బడ్జెట్ కూర్పుకు ఆమోదం తెలిపారు.

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 07, మార్చి 2022

# కాకతీయుల యుద్ధ పాఠాలు!

ఉక్రెయిన్ రష్యా యుద్ధం నేపథ్యంలో భారతదేశంలోని రాజరిక వంశాల్లో ప్రముఖులైన కాకతీయుల యుద్ధ వ్యూహాలు, రక్షణ చర్యలు ప్రస్తావనార్హం. అవసరమైతే ప్రతీ పౌరుడు యుద్ధ రంగంలో పాల్గొనేలా చేయడం, సామంత రాజుల మాదిరిగా నాయంకర వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటం, పటిష్టమైన గూఢచారి వ్యవస్థ, రాజ్యం చుట్టూ రక్షణగోడల్లా గిరి దుర్గాల ఏర్పాటు... ఇలా కాకతీయులు అవలంబించిన భద్రతాచర్యలు పటిష్ఠమైనవి. గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి కృష్ణ, బీమా పరీవాహక ప్రాంతాలైన సబ్బినాడు, గంగాపూర్, పిఠాపురం, రాజమహేంద్రవరం, కోనసీమ, మోటుపల్లి, కంచి, పుష్పగిరి, కడప, గండికోట, ఆదోని, కర్నూలు, ఆలంపూర్, బీదర్ సరిహద్దులుగా విశాల భూభాగాన్ని దాదాపు రెండువందల యాభై ఏళ్ల పాటు (1150 నుండి 1300 వరకు) కాకతీయులు పాలించారు. విదేశీయుల దండయాత్రలను, ఉత్తర భారతం నుంచి తురుష్కుల సామ్రాజ్య విస్తరణ కాంక్షను, పొరుగు రాజ్యాల దురాక్రమణలను ఎన్నింటినో కాకతీయులు ఎదుర్కోవాల్సి వచ్చింది. వీటన్నింటినీ తట్టుకొని కాకతీయులు నిలబడటానికి పౌరులలో దేశభక్తి భావన పెంపొందించటం, బలమైన మిత్ర దేశాలను కలిగి ఉండడం, వాటితో వియ్యం అందుకోవడం వంటి చర్యలు దోహదపడ్డాయి. ప్రతాపరుద్రీయం గ్రంథంలో 'నవ లక్ష ధనుష్క చక్రవర్తి' అని ప్రతాపరుద్రుడిని కొనియాడటాన్ని చూస్తాం. తొమ్మిది లక్షల మంది యుద్ధ సైనికులను కలిగినవాడు అని దాని అర్థం. ఆనాడు తొమ్మిది లక్షల మంది సైనికులు ఉండడం గొప్పవిషయం. బహుమనీలు, మొఘల్ చక్రవర్తులకు కూడా ఇంత పెద్దసంఖ్యలో యుద్ధ సైనికులు లేరు. మరి, కాకతీయులకు అంత సైన్యం ఎక్కడిది? ప్రస్తుత రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు తొమ్మిది లక్షలు, ఉక్రెయిన్‌కు రెండు లక్షల సైనిక బలగం ఉంది. మిత్రదేశాలు అనుకున్నవి అండనిలవని కారణంగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు తన పౌరులకు ఆయుధాలు ఇస్తాను యుద్ధానికి సిద్ధం కమ్మని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాకతీయుల కాలంలో పౌరులందరికీ అవసరమైతే వారు దేశ రక్షణలో పాల్గొనేలా యుద్ధ విద్యలో ముందే శిక్షణ ఇప్పించారు, వారిలో దేశభక్తి పెంపొందించారు. అందుకే కాకతీయ సామ్రాజ్యం విస్తరించిన ప్రతీ ప్రాంతంలోనూ వీరగల్లుల విగ్రహాలు ఇప్పటికీ దొరుకుతున్నాయి. అప్పటివారికి విలువిద్య, మల్ల యుద్ధం తదితర విద్యల్లో ప్రావీణ్యత కల్పించేవారు. సమయమొస్తే ప్రతీ ఒక్కరు సామ్రాజ్య రక్షణకు కదిలేవారు. ఈ అర్థంలోనే- ప్రతాపరుద్రుడికి 9 లక్షల సైనికులున్నారు అని ప్రతాపరుద్రీయంలో పేర్కొన్నారు. తమకు ఎప్పటికైనా ముప్పు అని భావించిన పొరుగు రాజ్యాలతో కాకతీయులు వైవాహిక సంబంధాలనూ ఏర్పాటు చేసుకునేవారు. ఒక విశాల రాజ్యానికి అధ్యక్షురాలిగా ఒక మహిళను, రాణి రుద్రమదేవిని ప్రకటించిన ఘనత కాకతీయులకే దక్కింది. అదే సమయంలో ఢిల్లీ సుల్తనత్ రాణిగా రజియా సుల్తానా కూడా కొద్దికాలం ఉన్నప్పటికీ ఆమె అంతర్గత కుట్రలకు బలయ్యింది. రుద్రమకు కూడా భర్త వీరభద్రుడి నుంచి ప్రతికూలత ఎదురైనప్పటికీ ఆమె దానిని సమర్థంగా ఎదుర్కొంది. రాణి రుద్రమకు ముగ్గురు కూతుళ్లు. వీరిలో పెద్ద కుమార్తెలు ఇద్దరినీ పొరుగు రాజ్యాల రాజరికాలకు ఇచ్చి పెళ్ళి చేసింది. మూడవ కూతురు ముమ్మడమ్మను కాకతీయ వంశస్థులకే ఇచ్చింది. ముమ్మడమ్మ కొడుకే ప్రతాప రుద్రుడు. దీనితోపాటు, నెల్లూరులో మనుమసిద్ధి పాలకులతోనూ, ఉత్తరాదికి చెందిన కాయస్తులతోనూ కాకతీయులు స్నేహబంధాన్ని కొనసాగించారు. ఈ కాయస్తులలో అంబదేవుడు మినహా మిగిలిన రాజులందరూ వీరితో సఖ్యంగానే ఉన్నారు. కాకతీయులు తమ రాజ్యంపై శత్రు రాజులు దండెత్తినా వారిని రాజ్యం ప్రధాన కేంద్రానికి వెలుపలనే అడ్డుకోగలిగేవారు. ఇందుకుగాను ఓరుగల్లు చుట్టూ ఉప రాజ్యాలను ఏర్పాటు చేసి, వాటికి నాయంకరులనే పేరుతో సామంతరాజులను అధిపతులుగా నియమించారు. ఈ సమర్థులైన, విశ్వాసపాత్రులైన నాయంకరులు ఏ శత్రురాజులు దాడి చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేవారు. రాణి రుద్రమ కాలంలో దాదాపు 77మంది నాయంకరులు ఉండేవారని ప్రముఖ చరిత్రకారుడు డా. రేచర్ల గణపతి పేర్కొన్నారు. ఈ నాయంకరులనే దండనాయకులు అని వ్యవహరించేవారు. వీరు పాక్షికంగా స్వయం పాలకులుగా ఉంటూనే కాకతీయుల అజమాయిషీలో పనిచేసేవారు. ఈ దండనాయక వ్యవస్థను ప్రతాపరుద్రుడు మరింత పటిష్టం చేశాడు. అంటే, ఓరుగల్లు చుట్టూ దాదాపు 70కి పైగా చిన్న కోటలు ఉండేవన్నమాట. అంతేగాక, రాజ్యం చుట్టుపక్కల చీమ చిటుక్కుమన్నా తమకు సమాచారం తెలిసేలా వేగుల వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. కాకతీయుల ప్రధాన స్థావరమైన ఓరుగల్లు కోటను శత్రు దుర్భేద్యంగా రూపుదిద్దారు. కోట చుట్టూ ప్రధానంగా మూడు కోటలు నిర్మించారు. మొదటిది మట్టి కోట, రెండవది రాతి కోట, మూడవది కంప కోట. రాతి కోట చుట్టూ కందకాలు ఏర్పాటు చేసి మొసళ్లను వదిలేవారు. కంపకోట దేశంలో మరే ఇతర రాజ్యాల చరిత్రలోనూ కానరాదు. శత్రుసైన్యాలు ఒకవేళ మట్టి, రాతి కోటలను దాటుకొని వచ్చినా కంపకోటను దాటడం అంత సులభం కాదు. కంప, వెదురు, కలప దూలాలతో కలిపి చుట్టూ కోట లాగా తయారు చేసి ఉండేది. ఈ కంప కోట దగ్గరికి శత్రువులు రాగానే వాటిని తగులపెట్టేవారు. దాంతో బడబాగ్నిలా విస్తరించే మంటలు శత్రువును కబళించేవి. కాకతీయులు తమ రాజ్యాన్ని ఆర్థికపరంగా పటిష్ఠం చేసే విధానాలనూ అవలంబించారు. దీనిలో భాగంగానే 'త్రీ టీస్' టెంపుల్, ట్యాంక్, టౌన్ విధానాన్ని అవలంబించారు. రామప్ప, గణపురం లాంటి తటాకాలను నిర్మించి అక్కడే గ్రామాన్ని, ఆలయాలను కట్టించేవారు. దీనితో, నీటి లభ్యత ఉండి పౌరులు వ్యవసాయంలోను, అనుబంధ రంగాలలోను నిమగ్నమయ్యేవారు. ఇలా, బహుముఖ వ్యూహాలను అవలంబించినందునే కాకతీయులు రెండున్నర శతాబ్దాల పాటు విజయవంతంగా పరిపాలించారు. కాలం మారినా, యుద్ధరీతులు మారినా ఈ మౌలిక యుద్ధతంత్రాలు ఇప్పటికీ విస్మరించలేనివే.


# అసాధ్యాన్ని కోరుకుంటున్న రష్యా



రష్యా ఉన్నట్లుండి ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించింది. అయితే ఇది ఆకస్మిక ఘటన కాదు. ఎనిమిదేళ్ల క్రితం క్రిమియాను ఆక్రమించుకుని డాన్‌బాస్ నుంచి రష్యా తన చర్య లను మొదలెట్టినప్పుడే ఈ క్రమం మొదలైంది. ఉక్రెయిన్ ప్రజలు దీనికి ఎన్నడూ అంగీకరించలేదు. యుఎస్ఎస్ఆర్ సామ్యవాద పాలనలో ఉక్రెయిన్ విధ్వంసకర ఫలితాన్ని అనుభవించింది. 1932-33 మధ్యలో ఘోర కరువు కారణంగా 30 నుంచి 40 లక్షల మంది చనిపోయారు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత సొంత దేశాన్ని రూపొందించుకోవడం కోసం ఉక్రెయిన్ పోరాడుతూ వచ్చింది. ఉక్రెయిన్ స్వాతంత్ర్య ప్రకటన చట్టాన్ని 90.92 శాతం ఓటర్లు ఆమోదించారు. కానీ పుతిన్ తన నయా సామ్రాజ్యవాద శైలితో ఉక్రెయిన్ స్వతంత్రతను నిరాకరిస్తున్నారు. రష్యాను వాస్తవంలోకి తీసుకురావడంలో తక్కిన ప్రపంచంతోపాటు భారతదేశం కూడా తోడ్పడాలి. రష్యా ముట్టడికి గురైన నా మాతృదేశం ఉక్రెయిన్ పూర్తిస్థాయి యుద్ధంలో పాల్గొంటున్న సమయంలో ఈ వ్యాసం రాస్తున్నాను. ఇలాంటిది సంభవిస్తుందని నాకు ఇప్పటికీ నమ్మకం కలగడం లేదు. మా సరిహద్దుల్లోనే కాదు, బెలారస్ భూభాగం నుంచి కూడా రష్యా మాపై బహుముఖ యుద్ధం తలపెట్టింది. రష్యన్ క్షిపణులు మా రాజధాని కీవ్‌ను తాకాయి. పలుదిక్కుల నుంచి రష్యా ట్యాంకులు మా సరిహద్దులు దాటేందుకు ప్రయత్నించాయి. కొన్ని మార్గాల్లో రష్యన్ సైనిక చర్య విజయవంతమైంది. కానీ వీటిలో చాలా వాటిని ఉక్రెయిన్ సైనికులు తిప్పికొట్టారు. ఈ క్రమంలో రష్యన్ ఆర్మీ ఎదురుదెబ్బలు తింది. అనేక సైనిక వాహనాలను కోల్పోయింది కూడా. నిద్రలేకుండా అలసిపోయిన నేను కళ్లు మూసుకున్నప్పుడు చుహుయివ్‌లోని అపార్ట్‌మెంట్ బ్లాక్ సమీపంలో తన కొడుకు కోసం విలపిస్తున్న ఓ తండ్రి మొహాన్ని తల్చుకున్నాను. రష్యా దాడిలో చనిపోయిన వారిలో పిల్లలు కూడా ఉన్నారు. యూరప్ మధ్యలో ఉన్న మా దేశానికి ఈ 21వ శతాబ్దిలో ఇలా జరుగుతుందంటే నమ్మశక్యంగా లేదు. ఫిబ్రవరి 24న రష్యా ఉన్నట్లుండి ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారం భించింది. ఇది ఆకస్మిక ఘటన కాదు. ఎనిమిదేళ్ల క్రితం క్రిమియాను ఆక్రమించుకుని డాన్‌బాస్ నుంచి తన చర్యలను రష్యా మొదలెట్టినప్పుడే ఈ క్రమం మొదలైంది. గత శతాబ్ది కాలంగా ఉక్రెయిన్‌ను తన అదుపులో ఉంచుకోవాలని రష్యా నిరంతరం ప్రయత్నిస్తూ వచ్చిందన్నది ఇప్పుడు మరింత స్పష్టంగా తేటతెల్లమైంది. ఇతర సెంట్రల్ యూరోపియన్ దేశాల లాగే ఉక్రెయినియన్లు కూడా మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత తమ సొంత దేశాన్ని రూపొందించుకోవడం కోసం పోరాడుతూ వచ్చారు. ఆ ప్రయత్నాల్లో వేం విజయవంతమయ్యాం. 1918 జనవరిలో స్వతంత్రం ప్రకటించుకుని ఒక సంవత్సరం తర్వాత పశ్చిమ ఉక్రెయిన్ రిపబ్లిక్‌తో ఐక్యమయ్యాం. కానీ ఇతర సెంట్రల్ యూరోపియన్ దేశా లకు లాగే మా సొంత దేశంలో జీవిస్తూ ఆనందంగా గడిపే అవకాశం పెద్దగా పొందలేకపోయాం. 1920లో బోల్షివిక్కులు, రెడ్ ఆర్మీ (పోలండ్‌లో భాగంగా మారిన పశ్చిమప్రాంతం మినహా) ఉక్రెయిన్‌పై అదుపు సాధించగలిగాయి. ఉక్రెయిన్‌లో సోవియట్ పాలన ఇలా ప్రారంభమైంది. ప్రత్యేక దేశంగా ఉక్రెయిన్ ఉనికిని సోవియట్ అధికారులు ఎన్నడూ గుర్తించలేదనే విషయమై చరిత్రకారుల మధ్య ఏకాభిప్రాయం ఉంది. అందుకే ఉక్రెయినియన్లు, రష్యన్లు ఒకే ప్రజలు అనీ, అసలు ఉక్రెయిన్‌ని సృష్టించింది వ్లాదిమిర్ లెనిన్ అనీ చెప్పడం ద్వారా ప్రస్తుత రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన నయా సామ్రాజ్యవాద శైలితో ఉక్రెయిన్ స్వతంత్రతను నిరాకరిస్తున్నారు. యుఎస్ఎస్ఆర్ సామ్యవాద పాలనలో భాగంగా ఉక్రెయిన్ విధ్వంసకర ఫలితాన్ని అనుభవిస్తూ వచ్చింది. 1932-33 మధ్యలో ఉక్రెయినియన్లు కరువు బారిన పడ్డారు. ఈ ఘోర కరువు కారణంగా 30 నుంచి 40 లక్షల మంది ప్రజలు చనిపోయారు. ఆనాటి జనాభాలో ఇది 13 శాతం. అప్పట్లో సోవియట్ సమష్టీకరణ విధానాల కారణంగా ఉక్రెయిన్ రైతాంగం తాము పండించిన పంటను బలవంతంగా సోవియట్ అధికారులకు అప్పగించాల్సి వచ్చింది. ఆహారం కోసం అన్వేషిస్తూ తమ గ్రామం నుంచి బయటకు వెళ్లడానికి కూడా వారిని అనుమతించేవారు కాదు. రైతులు ఆహారం సేకరించడాన్ని నిషేధించారు. ఇలా సేకరించినవారిని నిర్బంధ శిబిరాలకు చేర్చి అయిదు నుంచి పదేళ్ల వరకు ఉంచేవారు. వీరిలో చాలామంది ఆకలిదప్పులతో చనిపోయేవారు. ఈ సందర్భంగా, నా భర్త కుటుంబం ఆయన ముత్తవ్వ గురించిన భయంకర గాథను పదిలపర్చి నాకు చెప్పింది. ఒక సంపన్న కుటుంబం బయటకు విసిరేసిన బంగాళాదుంపల పొట్టును తీసుకున్నదని ఆమెను నిర్బంధ శిబిరానికి తరలించారు. దాంతో పిల్లలకు కాస్త తిండి పెడదామని ఆమె భావించింది. ఆ రోజుల్లో అనేకమంది మేధావులు, సంగీతకారులు, విద్యావేత్తలను ఇలా నిర్బంధ శిబిరా లకు పంపేవారు. అక్కడ వారి జీవితం విషాదకరంగా ముగిసేది. రెండో ప్రపంచ యుద్ధం ఉక్రెయిన్‌కి విధ్వంసకరమైన నష్టాలను తీసుకొచ్చింది. చరిత్రకారుడు తిమోతీ స్నైడర్ పేర్కొన్న 'బ్లడ్‌లాండ్స్' మధ్యలో ఉక్రెయిన్ ఉంది. అంటే పోలండ్ నుంచి పశ్చిమ రష్యా వరకు వ్యాపించిన భూభాగంగా ఉక్రెయిన్ ఉండటంతో సోవియట్లు, నాజీలు ఇద్దరి చేతుల్లో నానా బాధలకు గురవుతూ వచ్చింది. 1980ల చివరికి 'గ్లాస్‌నాస్త్', 'పెరిస్త్రోయికా'లు(కమ్యూనిస్టు పార్టీలో, ప్రభుత్వంలో సంస్కరణలు) మార్పును తీసుకొచ్చాయి. వాటితోనే ఉక్రెనియన్లు ఉత్తేజం పొందారు. ఆసక్తికరంగా మొదటి అడుగు డాన్‌బాస్ నుంచి పడింది. 1989-90లలో డాన్‌బాస్ బొగ్గుగని కార్మికులు భారీ సమ్మెకు దిగారు. కారణం ఆర్థికమే. చాలాకాలంగా వీరికి వేతనాలు చెల్లించలేదు. పని పరిస్థితులు పేలవంగా ఉండేవి. మాస్కో నుంచి కాకుండా ఉక్రెయిన్ రాజధాని కీవ్ నుంచి దీనిపై నిర్ణయాలు వస్తే బాగుంటుందని వీరు భావించారు. ఇలాంటి నిరసన ప్రదర్శనలే యుఎస్ఎస్ఆర్ పతనానికీ, ఉక్రెయిన్ స్వాతంత్ర్యానికీ నాందీవాచకంలా ఉండేవి. 1991 డిసెంబర్ 1న ఉక్రెయిన్ స్వాతంత్ర్య ప్రకటన చట్టాన్ని 'మీరు ఆమోదిస్తారా, లేదా?' అనే ప్రశ్నకు 90.92 శాతం ఓటర్లు (క్రిమియాలో నివసిస్తున్న వారితో సహా) 'అవును' అని ఓటేశారు. సరిగ్గా వారంరోజులకు యుఎస్ఎస్ఆర్ రద్దయిపోయింది. ఆ తర్వాత గడిచిన 30 సంవత్సరాల స్వాతంత్ర్యం సజావుగా సాగలేదు. కానీ ఉక్రెయిన్ తన శాంతియుత వైఖరిని నిరూపించుకుంది. యుఎస్ఎస్ఆర్ రద్దు సమయానికి ఉక్రెయిన్ ప్రపంచంలోనే మూడో అత్యధిక అణ్వాయుధాలు కలిగిన దేశంగా ఉండేది. కానీ కీవ్ తన వద్ద ఉన్న అన్ని రకాల అణ్వాయుధాలను వదిలిపెట్టింది. దీనికి ప్రతిఫలంగా 1994లో బుడాపెస్ట్ మెమోరాండంపై అమెరికా, బ్రిటన్‌తోపాటు రష్యా కూడా సంతకం పెట్టింది. ఉక్రెయిన్ ప్రాదేశిక సార్వభౌమత్వానికి ఈ ఒప్పందం హామీనిచ్చింది. 1997లో ఉక్రెయిన్ ప్రెసిడెంట్ లియొనిడ్ కుచమా, రష్యన్ అధ్యక్షుడు బోరిస్ ఎల్ట్సిన్ రెండు దేశాల మధ్య స్నేహ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉక్రెయిన్ సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను గుర్తించిన ద్వైపాక్షిక ఒప్పందాలు ఇవే. 2014 నుంచి ఉక్రెయిన్ చాలా మారింది. యుద్ధంతో సహవాసం చేస్తున్నప్పటికీ అది అనేక అవకాశాలతో మరింతగా యూరోపియన్ దేశంగా మారిపోయింది. యూరోపియన్ యూనియన్‌తో సమగ్ర వాణిజ్య ఒప్పందం, వీసా రహిత వ్యవస్థ వల్ల మా వ్యాపారవేత్తలకు మరిన్ని అవకాశాలు వచ్చాయి. వాటిలో ముఖ్యమైనది ఏమిటంటే ఉక్రెయిన్ ప్రజాస్వామిక దేశంగా మారింది. రష్యా పాలకుల విషయానికి వస్తే, తన ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్న వీరికి తమ పొరుగున ప్రజాస్వామిక వ్యవస్థ ఉండటం ఏమాత్రం సమ్మతం కాదు. అందుకే ఉక్రెయిన్ ప్రజలు యూరోపియన్, నాటో కూటమిలో చేరాలని ఆత్రుత ప్రదర్శించేవారు. ఇటీవల జరిగిన ఒక పోల్ ప్రకారం 67 శాతంమంది ఉక్రెయినియన్లు ఈయూలో చేరాలని కోరుకోగా, నాటోలో చేరాలని 59.2 మంది కోరుకున్నారు. ఈ గణాంకాలే రష్యన్ దురాక్రమణకు దారితీశాయి. 2013లో ఉక్రెయినియన్లలో 20 శాతం కంటే తక్కువ మంది మాత్రమే నాటోలో చేరాలని ఓటేశారు. కానీ ప్రస్తుతం పుతిన్ తలపెట్టిన దాడి ఉక్రెయినియన్లను మరింత దేశభక్తిపరులుగా మార్చింది. కొన్ని రోజుల క్రితం మొదలైన పూర్తి స్థాయి యుద్ధం వల్ల ఉక్రెయిన్ ప్రజలు తమ పొరుగుదేశాన్ని దీర్ఘకాలంపాటు ద్వేషించే పరిస్థితి మరింత పెరిగింది. ఉక్రెయిన్‌తో రష్యా తలపెట్టిన యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన నిరసన ప్రదర్శనలు రష్యన్ ప్రజల్లో కూడా మార్పు తీసుకొస్తాయని ఆశ కలుగుతోంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీలు చేసినట్లుగానే తెల్లవారు జామున 4 గంటలకు పిరికిపందలాగా రష్యా యుద్ధం తలపెట్టింది. వందలాదిమంది రష్యన్ తల్లులు తమ పిల్లలను కోల్పోయారు. మరోవైపు భారతదేశం ఈ యుద్ధం గురించిన ప్రకటనల్లో చాలా జాగ్రత్తగా ఉంటూ వస్తోంది. అవును, భారతదేశానికి బాధాకరమైన చరిత్ర ఉంది. కాబట్టే ఉక్రెయిన్‌పై రష్యా ప్రకటనలను అర్థం చేసుకోవడంలో అది మనకు తోడ్పడుతుంది. క్రెమ్లిన్ తన సామ్రాజ్యాన్ని తిరిగి పొందాలని చూస్తూ ఉక్రెయిన్‌ని ఈ సామ్రాజ్యంలో ఒక ఆభరణంగా చూస్తోంది. ఉక్రెయిన్ ప్రజలు దీనికి ఎన్నడూ అంగీకరించలేదు. బ్రిటన్ ఇప్పుడు తన సామ్రాజ్యంలో భారతదేశం ఒక భాగమని చెబుతుందని ఊహిద్దాం. అది అసంభవం కదా! కానీ రష్యా ఇప్పుడు చేస్తున్నది అదే మరి. ఈ అసాధ్యాన్ని సాధించుకోవడానికి రష్యా ఇప్పుడు రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఎన్నడూ చూడని స్థాయిలో ఉక్రెయిన్ నగరాలపై, రాజధాని కీవ్‌పై క్షిపణులు సంధిస్తోంది. అందుకే రష్యాను వాస్తవంలోకి తీసుకురావడంలో దయ చేసి మాకు సహాయం చేయండి.

# ఇది బాల రచయితల ఒడి!

తెలంగాణ సాహిత్య అకాడమీ మరొక కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సాహిత్యాన్ని యూనివర్సిటీ లైబ్రరీల నుండీ, అకాడమీ ప్రాంగణాల నుండీ పల్లె బాట పట్టించనున్నది. బహుజన వాడల నుండి గిరిజన గూడేలదాకా పరుగు పెట్టించనుంది. అందులో భాగంగా అకాడమీ మరో ముఖ్యమైన మైలురాయిని ఈరోజు (మార్చ్ 4) దాటుతోంది. తెలంగాణలోని ప్రతి బడిలోని పిల్లలూ 'మన ఊరు-మన చెట్టు' వస్తువుగా కథలు రాయనున్నారు. తమ మాతృభాషలో తమ సృజన శక్తులకు మెరుగు పెట్టుకోనున్నారు. ఈ కథల యజ్ఞానికి వెన్నుదన్నుగా ఉన్నది తెలంగాణ సాహిత్య అకాడమీ. పిల్లలు రాసిన కథల నుండి ఉత్తమమైన 1000 కథలతో ఒక బృహత్ సంకలనం తీసుకు రానున్నది అకాడమీ. కథా రచన ద్వారా పిల్లల్లోని సృజనకి పదును పెట్టి వాళ్ళలోని క్రియేటివ్ స్కిల్స్‌కి ఒక చోదక శక్తిలా నిలుస్తున్నది. కేసీఆర్ దార్శనికతతో నిర్మితమవుతున్న తెలంగాణ పునర్నిర్మాణంలో జరుగుతున్న పురోభివృద్ధిలో భాగంగా సాహిత్య, సాంస్కృతిక రంగాలలో కూడా పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. పాత, కొత్త తరాలకు వారధిగా తెలంగాణ మట్టి పునాదులతో సాహిత్య రంగం ముందుకు సాగాలని కేసీఆర్ సాహిత్య అకాడమీని పునరుద్ధరించారు. ఆయన ఆదేశాలతో సాహిత్య అకాడమీ తన పనిని విస్తృతం చేసుకొని ముందుకు సాగుతోంది. అందులో భాగంగానే సాహిత్య అకాడమీ తొలి సారిగా 6, 7, 8, 9, 10 తరగతుల విద్యార్థుల దగ్గరకు వెళ్లి వాళ్లతో 'మన ఊరు - మన చెట్లు' అన్న అంశంపై కథలు రాయించే కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీసుకున్న శ్రద్ధ కూడా తోడైంది. దీంతో పాఠశాల విద్యాశాఖ, సాహిత్య అకాడమీ సంయుక్త భాగస్వామ్యంలో విస్తృత స్థాయిలో తెలంగాణలో బాల రచయితలందరూ కలాలు పడుతున్నారు. పిల్లల్లో తమ ఊరుపై ఉన్న అవగాహనను బయటకు తీసుకు వచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. తన ఊరు, తాను నివసించే ప్రాంతంలోని చెరువు, చెట్లు, అందాలు, మత సామరస్యం, పండుగలు, ఆనందాలు, ఉత్సవాలు, ఉత్సాహాలు అన్నీ పిల్లలు మర్చిపోలేనివి. అదే పట్నంలోనైతే తన బస్తీ, తాను జీవించే ప్రదేశంలో నేటివిటీ వారిలో చెదిరిపోనిదే. పాఠశాలల్లో చదువుకునే పిల్లల్లో సొంత ఊరు లేదా పట్టణం... అందులో చెట్ల ప్రాముఖ్యంపై ఉన్న అవగాహనను సృజనాత్మకంగా వెలికితీయడానికి వారి దగ్గరకే వెళ్లి, తరగతి గదినే కార్యశాలను చేసుకుంది సాహిత్య అకాడమీ. ఆ కథల బడిలో మంత్రి సబితతోపాటూ విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖ డైరెక్టర్ పాల్గొంటున్నారు. సర్వశిక్షా అభియాన్ పర్యవేక్షణలో



సాహిత్య అకాడమీ ఈ కార్యక్రమానికి రూపురేఖలు దిద్దింది. ఈ కథల బడిలో పాల్గొనే విద్యార్థులు వారి వారి మాతృభాషల్లోనే కథలు రాస్తున్నారు. తెలుగు, హిందీ, ఉర్దూల నుంచి ఏ భాషలోనైనా రాయవచ్చును. ఆదివాసీ తెగలకు చెందిన పిల్లలు తాము మాట్లాడే భాషలకు లిపి లేనందున వారి మాతృభాషలోనే తెలుగు లిపిలో రాయవచ్చును. మాతృభాషకు లిపిలేకపోయినా ఆ పిల్లలు అద్భుతమైన ఆవిష్కరణలు చేయగలరు. అందుకే మాతృభాషలో రచన చేసేందుకు అవకాశం ఇచ్చాము.

# రాయికల్ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

రాయికల్ ,మార్చి 05( ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ పట్టణ కేంద్రంలో స్థానిక ఆర్ . ఆర్ ఫంక్షన్ హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మహిళా బందు కార్యక్రమాన్ని రాయికల్ మండలంలోని అన్ని గ్రామాల మహిళలతో కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ చైర్మన్ దావా వసంత సురేష్ పాల్గొని మాట్లాడుతూ మన ఇంట్లో ఆడపిల్ల పుడితే అష్ట లక్ష్మి ల స్వరూపమని, అంగన్వాడి టీచర్లకు , ఆయమ్మ లకువేసవి కాలం వస్తుందని వారికి కాటన్ చీరలు ఇస్తామని, ఒంటరి మహిళలకు వయసుతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకం కింద 2000 రెండు వేల రూపాయలు ప్రతి నెల ఇస్తుందని ,అలాగే బీడీలు చుట్టే సోదరిమణులకు బీడి కార్మికుల పథకం ద్వారా ప్రతి నెల రెండు వేల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం .మహిళల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా పెద్దపీట వేసిందని కొనియాడారు. అనంతరం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ .కే సంజయ్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు పెండ్లికి మేనమామ గా మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం ద్వారా ఒక లక్ష నూట పదహారు రూపాయలు ఆర్థిక చేయూతను అందిస్తున్నారు .అలాగే వితంతు లకు ,వృద్ధులకు బీడీ కార్మికులకు ,ఒంటరి మహిళలకు ( వయసుతో సంబంధం లేకుండా )సుమారు ఏడు లక్షల 56 వేల మందికి ప్రతి నెల 2000 రూపాయలు ఆసరా పథకం ద్వారా అందిస్తున్నామని తెలిపారు .



గతంలో కల్వకుంట్ల కవిత నిజామాబాద్ ఎం.పి.గా ఉన్నప్పుడు రాయికల్ పట్టణం (మున్సిపల్ గా ) పురపాలక సంఘంగా ఏర్పడింది .ఎం.పీ .గా కె కవిత ప్రత్యేక నిధులు కేటాయించింది,ఆ నిధులతోనే రాయికల్ పట్టణంలో అన్ని వార్డులలో ఎన్నడూ లేని విధంగా సి.సి రోడ్ల నిర్మాణం జరిగిందని , మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలకు అండగా ఎన్నో అభివృద్ధి పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే , పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో కే పంపాలని తెలుగు విద్యతోపాటు ఆంగ్ల భాష విద్యను అందిస్తున్నారని ఆయన కోరారు .జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు అశ్వినిజాదవ్ తిరుపతి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లౌడియా సంధ్యారాణి సురేంద్ర నాయక్ చైర్మన్ మోరహనుమాన్లు వైస్ చైర్మన్ రమాదేవి అచ్యుతరావు ఏ .ఎం .సి చైర్మన్ రాజారెడ్డి , మల్లారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ,ఎం.పీ.టీ.సీలు ,కో ఆప్షన్ మెంబర్లు రాయికల్ పట్టణ కౌన్సిలర్లు ,గ్రామాల వార్డు సభ్యులు టి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస ,మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, ఇంతియాజ్ ఎలిగేటి అనిల్, మోర రామ్మూర్తి టిఆర్ఎస్ మహిళ మోర్చా నాయకురాళ్లు , మహిళలు ,తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో వివిధ బాధ్యతలు ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## చెన్నారంగ్రామం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభం



పాలేరు మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చెన్నారంగ్రామం లో సీఎం కేసీఆర్ పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి , చిత్రపటాలకు రాఖీలు కట్టి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పలువురు మహిళలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చెన్నారం గ్రామ గ్రమదిపికలు గంజికుంట్ల వరలక్ష్మి , కొక్కిరెని నాగమణి,బట్టపోతులనాగమణి, అంగన్ వాడి టీచర్స్ గంజికుంట్లఈశ్వరమ్మ,నాగమణి, గ్రామ పెద్దలు చాగంటి మధుసూదన్ రావు,చింతనిప్పుసైదులు, గంజికుంట్ల వెంకన్న, కిలారు వెంకన్న,ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, కొదాటి శ్రీనివాసరావు,బట్టపోతుల కిరణ్, ఈ సందర్భంగా గా గ్రామ పెద్దలు మహిళలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అన్ని వర్గాల మహిళలు ఆశా వర్కర్లు అంగనవాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు..

## అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి: ఎంపీపీ వజ్జా రమ్య



పాలేరు మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీ కి రాఖీ కట్టి, అంగన్ వాడి కార్యకర్తలకు, ఆశా వర్కర్లు కు, గ్రామ దీపికలకు, శాలువాలు కప్పి సన్మానం చేసిన ఎంపీపీ వజ్జా రమ్య, సర్పంచ్ నెల్లూరి అనురాధ, ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్ బీ. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాస రావు, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యకుడు అవుట వీరబాబు, వార్డ్ సభ్యులు తుమ్మా ఉపేందర్, పల్లేపొంగు నగేష్, పసుపులేటి వీరబాబు, తోళ్ల బుచ్చాలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయవాదిపై టీఆర్ఎస్, ఎమ్మెల్యే అనుచరుల దాడి



ఇబ్రహీంపట్నం మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముందే న్యాయవాది ఫోన్ లాక్కొని దాడికి పాల్పడ్డ టీఆర్ఎస్ నాయకులుఎమ్మెల్యే, అతని అనుచరులపై తగు చర్య తీసుకోవాలని న్యాయవాదుల డిమాండ్ చేశారు,రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలకు చెందిన మహిళలు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన మహిళా బంధు కార్యక్రమంలో నిలదీయగా మహిళలపై దుర్భాషలాడిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఆయన అనుచరులు, టీఆర్ ఎస్ నాయకులు అక్కడ నిల్చుని ఉన్న న్యాయవాదిపై దాడికి పాల్పడ్డారు.న్యాయవాది ఫోన్ ను లాక్కొని వీరంగం సృష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మహిళలతో దుర్భాషాలాడారు.ఆ మహిళలు, న్యాయవాది మహేష్ ,తనకు ఎమ్మెల్యే నుంచి ప్రాణహాని ఉందని,ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. న్యాయవాదిపై దాడి చేసిన ఎమ్మెల్యే, అతని అనుచరుల పై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముద్దం వెంకటేశం డిమాండ్ చేశారు. న్యాయవాది పై దాడి కి నిరసనగా రేపు కోర్టు విధులను బహిష్కరించుతమని అన్నారు.

## మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది



ఇబ్రహీంపట్నం మార్చి 6ప్రజాపాలన ప్రతినిధి :ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి కేటీఆర్ గారి పిలుపు మేరకు 'మహిళా బంధు కేసీఆర్' ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ 9వ వార్డు నల్లబోలు మమత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ఇబ్రహీంపట్నం నియోజకవర్గము లో మన అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అదేశాల మేరకు ఈ రోజు ఇబ్రహీంపట్నం మున్సిపల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రాఖీ బంధ%శీ% కెసిఆర్ చిత్రపటానికి రాఖీ కట్టి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రైతులకు రైతుబంధు అందించిన ఘనత కేసిఆర్ దక్కిందని అదేవిధంగా మహిళలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దళిత బందు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి మహిళ మనలను తోబుట్టువుల చూసుకుంటున్నాడు అని నల్ల బొలు మమత అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైనటువంటి పాలన కనిపిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి చందు. వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్స్ అల్వాల్ జ్యోతి వెంకట్ రెడ్డి, కొంద్రు శ్రీలత రాంబాబు, పద్మా మల్లేష్ యాదవ్, భర్త కి జగన్, బర్ల మంగా జగదీష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తి వెంకట రమణారెడ్డి, యువజన విభాగ అధ్యక్షుడు జెర్కోని రాజు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గంలో మహిళా దినోత్సవ సంబరాలు



పాలేరు మార్చి 5 ప్రజాపాలన ప్రతినిధి : ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగాపాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి, అదేశానుసరంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం రానున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మూడు రోజుల సంబరాల్లో భాగంగా ఈరోజు ఆదివారం నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో ఘనంగా ప్రారంభించారు రోజున మహిళా బందు మన కూసుమంచి, నేలకొండపల్లి,ఖమ్మం రూరల్,తిరుమలాయపాలెంమండలాలో నియోజకవర్గలోని మహిళ ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి రాఖీ కట్టి,పాలాభిషేకం చేసి,మంగళ హారతులు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు అన్ని రంగాలలో ముందుంచుతూ,కళ్యాణలక్ష్మీ షాదీముబారక్,కేసీఆర్ కిట్టు,మహిళ రిజర్వేషన్లు,బాలికల గురుకుల పాఠశాలు ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళలకే ముందు ఉంచుతున్నందుకు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆశ వర్కర్ల,అంగనవాడి టీచర్లు, ఆయాలు,గ్రామ దీపికలను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోటిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం రూరల్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఖమ్మం డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, సి డి సి చైర్మన్ నెల్లూరు లీలా ప్రసాద్, నేలకొండపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్,నేలకొండపల్లి సర్పంచుల సంఘం అధ్యక్షుడు గండు సతీష్. తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు కాల్ టెక్స్ కు చెందిన పేర పార్వతి, వెలగందుల సుజాత , లకు ఒక్కొక్కరికి ఒకలక్ష నూట పదహారు రూపాయల చొప్పున మొత్తం 2,00,232 కళ్యాణలక్ష్మి చెక్కులను మరియు నరేంద్రుల రాజరత్నం కు ముఖమంత్రి సహాయనిది ద్వారా వచ్చిన 46,000 రూపాయల చెక్కును బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా ఆదివారం నాడు క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా, 12వ వార్డు కౌన్సిలర్ నెల్లిశ్రీలతరమేష్ , తెరాస నాయకులు నెల్లిరమేష్,నెలకంటి శ్రీధర్,నూనె ప్రభాకర్,కట్ల అశోక్,మత్తమారి ఉమామహేష్,జూపల్లి చంద్రశేఖర్ రావు,కుక్కల నర్సయ్య, ఆర్ పి సంగీత,వార్డు పార్టీ అధ్యక్షులు నెల్లి సమ్మయ్య,యువత అధ్యక్షులు దార హరికృష్ణ,వార్డుమైనారిటీ కార్యదర్శి శమీమ్, మరియు వెలగందుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన దాతలు



కోరుట్ల,మార్చ్ 06 (ప్రజాపాలన ప్రతినిధి ):హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న ఐలాపూర్ గ్రామవాసి అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన నల్ల విశ్వనాథం కి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించిన సర్పంచుల పోరం జగిత్యాల జిల్లా అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ 5000/- ఉప సర్పంచ్ గడప అంజమ్మ శంకర్ 5000/- పిఎసిఎస్ చైర్మన్ సాయి రెడ్డి 5000/- ఎంపిటిసి బోడ గంగాధర్ 2000/ ధర్మారం సర్పంచ్ రాజేందర్ 2000/- ధర్మారం ఎంపిటిసి సుభాష్ రెడ్డి 2000/- టమాటా శ్రీకాంత్ 10,000/- గ్రామాభివృద్ధి కమిటీ 3000/- టీ నందు 5000/- నిమిష కవి నవీన్ 5000/- నాగునూర్ గంగాధర్ 2000/- బక్కోలా మైపాల్ 1000/- దొమ్మటి రాములు 2000/- చల్ల శశి కుమార్ 2000/- జక్కుల నవీన్ 2000/- నాంపల్లి నితీష్ 2000/- మురళి తోగెటి 2000/- నరంబట్ల బర్వాజ్ 2000/- మారుపాక గంగాధరం1000/- కటకం రాజేష్ 1000/ - ఇతరులు 4855/- వీరందరికీ మా జీవితాంతం రుణపడి ఉ ంటామని,బాధితుడు కృతజ్ఞతలు తెలియజేసాడు. ఈ సాకారానికి వెన్నుదన్నుగా నిలిచిన తెరాస యూత్ నాయకులు కుంటాల వికాస్ ,నల్ల అన్వేష్, కొత్తూరు నిఖిల్, మారంపెల్లి భార్గవ్, సాయం చేసిన ప్రతి ఒక్కరికి బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## ఘనంగా మహిళా దినోత్సవం




ఇబ్రహీంపట్నం, మార్చి 06( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని వర్ష కొండ గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళల కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ కార్యక్రమం లో విజయవంతంగా అమలు అవుతున్న సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు గ్రామాల్లో మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతి లో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా శాలువాతో సత్కరించారు గొర్ల చంటి అన్న, గుజ్జరి శంకరి, మద్దెపల్లి గంగాధర్, సంగార్తి పుష్ప, తాండ్ర పోసాని, గొర్ల భూమ, గొర్రె నడిపి గంగారాం, కుంచపు శీను, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం,ఉ ప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ కంఠం భారతి, ఇబ్రహీంపట్నం,ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకటి, టిఆర్ఎస్ నాయకులు, ఏలల దశరథం, కంఠం రమేష్, జెడి సుమన్, దోమకొండ చిన్న రాజన్న, మామిడి సురేష్ రెడ్డి, శేఖర్, శంకర్ గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకై ఎమ్మెల్యేను కలిసిన యాదవ సంఘ సభ్యులు




సారంగాపూర్, మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘ సభ్యులు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న భీరయ్య ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు కొరకై స్థానిక ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ద్రుష్టికి తీసుకువెళ్లగా నిధుల మంజురుకై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు కొల్ముల రమణ తెలిపారు. సంఘం సభ్యులు తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉ న్నారు.

## ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరిన యువ నాయకులు



సారంగాపూర్, మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ లచక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు టీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన యువకులు ఆదివారం రోజున నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో హైదరాబాద్ లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ పార్టీలో చేరాగ అర్వింద్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. లచక్కపేట గ్రామానికి చెందిన లెక్కల సందీప్ బొడ్డుపెల్లి రాజు ఇడిగినేని హరీష్ గోపినేని భూమేష్ ఆకుల శ్రీనివాస్ బీజేపీ పార్టీలో చేరగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు మొరపెల్లి సత్యనారాయణరావు సారంగాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ వారి వెంట ఉన్నారు. ధీటి వెంకటేష్ తోట రాజేందర్ దరా శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం...



బీరుపూర్, మార్చి 06 (ప్రజాపాలన ప్రతినిధి):బీరుపూర్ మండల్ కండ్లపల్లి గ్రామంలో ఇటీవల ఎస్టీ కాలనీ నాయకపు గూడెంలో ప్రమాదవశత్తు ఎదుల వెంకటి మరియు ఎదుల నర్సయ్యలకు చెందిన రెండు ఇండ్లు అగ్నితో దగ్ధం అయిన సంగతి తెలిసిందే బీరుపూర్ మండల బీజేపీ ఇంఛార్జి మదన్మోహన్ 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరుపూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఎనగందుల చంద్రశేఖర్ కోట కిషన్ ఆడెపు రమేష్ కంది రమేష్ బూట్ల మార్కండేయ దుట నరేందర్ పర్వతం శ్రీను శ్యామ్ సుందర్ బానుతేజ రాజేందర్ శ్రీనివాస్ భాస్కర్ వెంకటేష్ కుమార్ లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ మహిళకు పెద్దన్నగా మారిన కేసీఆర్: జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ మాగంటి గోపినాధ్

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకాలు ప్రారంభించినా వాటి ప్రథమ ఫలాలు మహిళలకే దక్కేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్,రాష్ట్రంలో ప్రతీ మహిళకు పెద్దన్నగా మారారని అన్నారు హైదరాబాద్ జిల్లా టీఆరెస్ పార్టీ అధ్యక్షుడు,జూబ్లీహిల్స్ ఎం ఎల్ ఏ మాగంటి గోపినాధ్.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు




జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావు నగర్ కృష్ణకాంత్ పార్క్ వద్ద జిహెచ్ఎంసీ మహిళా పారిశుధ్య సిబ్బందికి, అంగన్ వాడి,ఆశావర్కర్లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు మహిళా సిబ్బందిని సన్మానించుకున్నామన్నారు. గతంలో నామ్ కే వాస్తే మహిళా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించే వారని, తెలంగాణ రాష్ట్రం సిద్దించాక మహిళలకు పెద్దపీట వేసే ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. దేశంలో మహిళల కొరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 9 వేల కోట్ల కు పైగా కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ లకు ఖర్చు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానిది అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా మహిళల పేరుపైనే ఇచ్చారని,58,59 జీవో ప్రకారం రెగ్యులరైజేషన్ స్కీం కూడా మహిళలకే హక్కులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్,బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియోద్దీన్ తో పాటు కార్పొరేటర్లు రాజ్ కుమార్ పటేల్,వనం సంగీత యాదవ్, దేదీప్య,స్థానిక టీఆరెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టీ డబ్ల్యూ జే ఎఫ్ బలోపేతానికి కృషి చేయాలి

**మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ యాదవ్**




మంచిర్యాల టౌన్, మార్చి06, ప్రజాపాలన: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జే ఎఫ్)బలోపేతానికి సభ్యులందరు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ యాదవ్ అన్నారు. హాజీపూర్ మండలంలోని వేంపల్లి మంచిర్యాల గార్డెన్స్ లో టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా మహాసభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల హక్కుల కోసం నిరంతరం పోరాడటం జరుగుతుందని గుర్తుచేశారు. జిల్లాలో జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పై ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాబోవు రోజుల్లో ఫెడరేషన్ బలోపేతం కొరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ మెంబర్ చింతకింది మధుసూదన్,అత్తె సాగర్,గోపతి సత్యం,సబ్బని భాస్కర్,వెంకట స్వామి, క్యాతం రాజేష్,జెనార్ధన్, సమ్మయ్య, చందు,శ్రీధర్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మహిళా బందు దినోత్సవం సందర్భంగా కేసిఆర్ చిత్రపటానికి రాఖీ కట్టిన మహిళలు




కోరుట్ల,మార్చ్ 06 ( ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలము లోని పైడిమడుగు గ్రామం లో మహిళా బందు దినోత్సవం సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కి పాలాభిషేకం చేసి, మహిళలు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్మ భిమరెడ్డి, ఎంపిటిసి మాధురి గోపాల్ ,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలుడి వైద్యానికి ఏ.ఈ.ఓ ల ఆర్థిక సహాయం



జన్నారం రూరల్, మార్చి 06, ప్రజాపాలన: మండల కేంద్రంలోని మొర్రిగూడ గ్రామానికి చెందిన విద్యార్థి బాదావత్ సాయి కార్తికేయగత నెల 26 న పాఠశాల నుండి ఇంటికి తిరిగొస్తూ ప్రమాదవశాత్తు ఆటో లో నుండి జారిపడి గాయాలపాలైన తల్లితండ్రులు నిరుపేదలు కావడంతో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట అగ్రికల్చరల్ అధికారులు , ప్రస్తుతం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా బాలుడి వైద్యం కోసం ఆదివారం రోజున 43,652 రూపాయల ఆర్థిక సహకారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మధుకర్,రాజ్ కుమార్ యెహోవా, అఖిల్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొన్నాల, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుందా సావిత్రి సేవాసమితి, ఉచిత హెూమియో హాస్పిటల్ ను సందర్శించిన కడప సిద్ద వైద్య నిపుణులు



మధిర మార్చి ,6 ప్రజా పాలన ప్రతినిధి:, మధిర మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు మధిర ఆత్కూరు బైపాస్ రోడ్ లోని కుందా సావిత్రి ఉచిత హెూమియో హాస్పిటల్ ను కడప రాజంపేటకు చెందిన ప్రముఖ సిద్దవైద్య నిపుణులు శ్రీ ఆర్ నాగేశ్వరరావు సందర్శించి హాస్పిటల్ నిర్వాహకులకు పలు సూచనలు చేశార ప్రతిఆదివారం ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఉచితంగా హెూమియో హాస్పిటల్ నందు సేవలు అందిస్తున్న వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు సంక్రాంతి శ్రీనివాసరావు, బొగ్గవరపు హరీష్, మోహన్, కడియాల కుటుంబరావు, చేడే శ్రీనివాస్, సుగ్గల రామకృష్ణారావు, మేడేపల్లి శ్రీనివాసరావు, షేక్ ఖాసీం, అంచె హరీష్, చిన్నం రాజేశ్వరి, తాళ్లూరి రిషిత తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 06 మార్చి ప్రజాపాలన : మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మహిళా దినోత్సవ సంబరాల ప్రారంభం సందర్భంగా పట్టణంలోని గాంధీ పార్క్ లో నిర్వహించిన కేసీఆర్ చిత్రపటానికి మహిళలు రాఖీ కట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. గౌరవ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఆర్పి మహిళామణులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రాఖీలు కట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ, మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్, ఒంటరి మహిళ పింఛన్లు, బీడీ కార్మికులకు పింఛన్లు, షి టీమ్స్ వంటి మహిళా సంక్షేమం, మహిళా భద్రతకు ప్రాముఖ్యతను కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఏఎంసి చైర్ పర్సన్ డాక్టర్ ముద్ద దీప భక్తవత్సలం, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ భేగమ్, ప్రజా ప్రతినిధులు, మహిళలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం



ఇబ్రహీంపట్నం మార్చి తేది 6ప్రజాపాలన ప్రతినిధి. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి కేటీఆర్ గారి పిలుపు మేరకు 'మహిళా బంధు కేసీఆర్' ఉత్సవాల్లో భాగంగా ఎంపీటీసీ చెరుకూరి మంగా రవీందర్ మాట్లాడుతూ. ఇబ్రహీంపట్నం నియోజకవర్గము లో మన అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అదేశాల మేరకు ఈ రోజు నగన్ పల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## బోనకల్ లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**ముందుగా మెడికల్ క్యాంపు లో మందుల పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకలు**




బోనకల్ ,మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి:బోనకల్ మండల కేంద్రం లో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మెగా శ్రీ హాస్పిటల్ నందు నిర్వహించిన మెడికల్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై డాక్టర్లను పూలమాల శాలువాతో సత్కరించి, సంబంధిత రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి వారం మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న నిర్వాహకులకు జడ్పీ చైర్మన్ అభినందనలు తెలిపారు. మండలంలోని బీపీ, షుగర్ ,గుండె సంబంధిత రోగులకు ఉచిత వైద్యం అందిస్తూ 100 రూపాయలకే నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరుగుతుందని, మండలంలోని ప్రజలు ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం బోనకల్ మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ అద్వర్యం లో మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించిన సందర్బంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మహిళలను ఘనంగా పులమాలలు, శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా నమస్తే తెలంగాణ పత్రిక రిపోర్టర్ తమ్మారపు బ్రహ్మం మధిర ఆర్ సి గా నియమింపబడినందుకు జడ్పీ చైర్మన్ అభినందనలు తెలుపుతూ పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సంద్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణా సీఎం కేసీఆర్ మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని, షి టీమ్, కల్యాణలక్ష్మి,శాదిముభరక్,అనేక మహిళ సంక్షేమ పదకాలు ఏర్పాటు చేస్తున్నారని, మహిళలు అందరు కేసిఆర్ కి కృతజ్ఞతలు తెలియజేయలని అన్నారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, గ్రామ కార్యదర్శి తెళ్ళూరి రమేష్ , బోనకల్ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ,బోనకల్ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, సహకార సంఘం డైరెక్టర్ భూక్య సైదా (గూరా?) బోనకల్ మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ భానోత్ కొండ, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, రామాపురం సర్పంచ్ వేణు, టిఆర్ఎస్ నాయకులు కొనకంచి నాగరాజు, గద్దల వెంకటేశ్వర్లు, ఇటుకల శ్రీనివాసరావు,బోనకల్ మండలం వైస్ ఎంపీపీ గూగులోతు రమేష్, రామాపురం ఎం పి టి సి ముక్కపాటి అప్పారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు, సిపిఐ నాయకులు జక్క నాగభూషణం, తూము రోషన్ కుమార్, క్యాంప్ నిర్వాహకులు ఆకెనా పవన్, డాక్టర్లు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా అరుముళ్ల పవన్ నియామకం




జగిత్యాల, మార్చి, 06 ( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా అరుముళ్ల పవన్ నియమితులైనారు. ఆదివారం హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా జగిత్యాల జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా పవన్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసినారు. కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అనుబంధ సంస్థలతో జిల్లాలో కరాటే డెవలప్మెంట్, అసోసియేషన్ తరపున బాధ్యతలు నిర్వహిస్తూ, జిల్లాలో కరాటే డెవలప్ చేయాల్సిందిగా సూచించినారు. విక్టోరియా జపాన్ కరాటే డు ఇండియా హంబుల్ సంస్థకు జిల్లా బాధ్యతగా ఉన్న పవన్ జిల్లా కరాటే అసోసియేషన్ బాధ్యతలు ఇవ్వడం పట్ల ఇండియన్ కోచ్ కీర్తన, సీనియర్ కరాటే మాస్టర్ రచ్చ శ్రీను బాబు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ఆప్షనల్స్

ఇలా పదో తరగతిలో ఆప్షనల్స్ ఎన్నుకోవాల్సి వచ్చింది. ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులు ఉండేవి. తొమ్మిదో తరగతిలోని క్లాస్‌మేట్స్ అందరూ ఎంపిసి తీసుకున్నారు. నేను కూడా ఎంపిసి తీసుకున్నాను. కెమిస్ట్రీ ల్యాబరేటరీ డిపాజిట్ పదిహేను రూపాయలు కట్టాలని అన్నారు. అమ్మ ఇవ్వలేదు. చదువు మానేయమన్నది. దాంతో సిఇసిలో చేరాల్సి వచ్చింది. చాలామంది క్లాస్‌మేట్స్ కొత్తవారు కొద్దిమంది పాత క్లాస్‌మేట్స్ ఉండేవారు. దాంతో క్లాస్‌మేట్స్ అందరూ మారిపోయారు. సబ్జెక్టులు మారిపోయాయి. భవిష్యత్‌లో చదువుకునే చదువులు కూడా మారతాయని అప్పుడు పెద్దగా అర్థం కాలేదు.

పదవ తరగతిలో లెక్కల సార్ లచ్చయ్య సార్ లెక్కలు చక్కగ చెప్పేవాడు. సూత్రాలు చెప్పి లెక్కతీయించేవాడు. కొంతమందికి ఈ పద్ధతి అర్థం కాలేదు. అప్పలాచార్య సారు లెక్కలు స్టెప్ బై స్టెప్ అద్భుతంగా చెప్పేవాడు. అరటిపండు వొలిచి నోట్లో పెట్టినట్టు తేలికగా అర్థమయ్యేది. మరుసటి రోజుకు ఆ లెక్క ఎట్ల చేశామో అర్థమయ్యేది కాదు. మొత్తం లెక్క చేసే విధానం మరిచిపోయేది.

పొన్నాల రాజన్న సార్ హిందీ చెప్పేవాడు. ఆయన మబ్బున్నే లేచి పొలానికి యేతంతో నీళ్ళుపెట్టి వచ్చేవాడు. దాన్ని సగర్వంగా చెప్పేవాడు. అలా చక్కగా పని చేసుకోవాలని ప్రోత్సాహపరిచేవాడు. చక్కగా పని చేసుకోవాలని బాగా నొక్కి చెప్పిన రాజన్నసార్ నాకు బాగా ఇష్టమైంది. ఆయనది జగిత్యాల స్వంతూరు. చింతకుంట రోడ్డులో వారి ఇల్లు. ఆయన ఆ తర్వాత పరీక్షలు రాసి ప్రమోషన్లు పొంది హన్మకొండ బిఇడి కాలేజీలో హిందీ లెక్చరర్ అయ్యారు. నేను తెలుగు పండిట్ ట్రైనింగ్ చేస్తున్నప్పుడు అక్కడ మళ్ళీ కలిశాడు. ఆనాటి ముచ్చట్లు గుర్తు చేసుకున్నాము.

కోరుట్ల, మెట్‌పల్లి వంటి పొరుగూర్లల్లో పదకొండో తరగతి హెచ్ఎస్‌సి ఉండేది. అది పాస్ కావడం కష్టంగా ఉండేది. అందుకని చాలామంది తొమ్మిది పదో తరగతుల్లో మా స్కూల్లో చేరడానికి వచ్చేవారు. మల్టీపర్పస్ హైస్కూల్‌లో రికార్డు బుక్ ఉండేది. పది, పదకొండు, పన్నెండు తరగతుల మార్కులు పర్సెంటేజ్ తీసి 25 శాతం మార్కులు బోర్డు పరీక్షల మార్కుల్లో కలిపేవారు. పన్నెండో తరగతి నుండి డైరెక్టుగా డిగ్రీ చేయవచ్చు. హెచ్ఎస్‌సి చదివితే మళ్ళీ పియుసి పరీక్ష రాయాల్సి వచ్చేది. అందుకని మల్టీపర్పస్‌లో చదవడానికి ప్రాధాన్యత ఇచ్చేవారు. పదో తరగతి పరీక్షలయ్యాక నేను కొద్దిరోజులు మా వెంకటాపురం చిన్నమ్మ దగ్గరికి వెళ్ళాను. ఆ సెలవుల్లో 27 మే 1964 రోజున భారత ప్రధానమంత్రి మరణించారు.

పదిహేను రూపాయలు ల్యాబ్ డిపాజిట్ అమ్మ కట్టకపోవడంతో నా ఆప్షనల్స్ మారిపోయాయి. నన్ను తీసుకుపోయి కామర్స్‌లో పడేశారు. ఆప్షనల్స్ మారడంతో క్లాస్‌మేట్స్ చాలామంది మారిపోయారు. తొమ్మిదో తరగతిలోని ఆరు సెక్షన్లనుండి జంబ్లింగ్ చేసినట్లుగా అన్ని క్లాసుల్లోకి ఇటు నుంచి అటు, అటు నుంచి ఇటు మారిపోయారు. ఎక్కువ మార్కులు వచ్చినవారిని ఎంపిసి రెండు సెక్షన్లలో చేర్చారు. ఆ తర్వాత వారిని బైపిసి రెండు సెక్షన్లలోకి మార్చారు. యవరేజ్ స్టూడెంట్స్‌ని కామర్స్ రెండు సెక్షన్లలోకి మార్చారు. ఇక మిగిలినవారిని హెచ్ఇసి రెండు సెక్షన్లలోకి మార్చారు. హెచ్ఇసిలోకి మారినవారిని ఫెయిల్ అయ్యేవారని, లాస్ట్ బెంచ్‌లో కూర్చునేవారని అనుకునేవాళ్ళం. కానీ, కాలక్రమంలో హెచ్ఇసి వాళ్ళే అడ్వకేట్లుగా, రాజకీయాలు తెలిసినవారుగా ముందుకు దూసుకొని పోయారు. వాళ్ళు డిగ్రీ, పీజలు చదివిన తర్వాత ఎంపిసి, బైపిసి చదివినవారికన్నా ఎక్కువ జనరల్ నాలెడ్జ్‌తో కాలేజి, యూనివర్సిటీ స్టూడెంట్ యూనియన్‌లలో చురుకుగా పాల్గొన్నారు. ఆ తర్వాత రాజకీయాల్లో కూడా చురుకుగా పాల్గొన్నారు. ఎంపిసి, బైపిసివాళ్ళు టీచర్లు, లెక్చరర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు వంటి ఉద్యోగాలకు పరిమితమయ్యారు. ఎంపిసి, బైపిసిల నుండి కొందరే అడ్వకేట్లుగా, రాజకీయ నాయకులుగా, విద్యార్థి నాయకులుగా ముందుకు వచ్చారు. నా కామర్స్ సెక్షన్‌కు చెప్పుకోవడానికి బ్యాంకులో ఉద్యోగాలు దొరుకుతాయి అని గొప్పలకు పోయేవాళ్ళం. హెచ్ఇసి వారికి ఇలా గొప్పలకు పోవడానికి ఏమీ లేకుండేది. హెచ్ఇసిలో యూరప్ చరిత్ర, భారతదేశ చరిత్ర, పౌరానిక శాస్త్రం, జాగ్రఫీ వంటి సబ్జెక్టులుండేవి. చరిత్రలోని యుద్ధాలు, వాటి తేదీలు ఎంత చదివినా జ్ఞాపకం ఉండేవి కావు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## మహిళా సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర సంక్షేమం: మాజీ కార్పొరేటర్ శేషుకుమారి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : మహిళలు అభివృద్ధి చెందితేనే ఇల్లు,రాష్ట్రం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అందుకే మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి పెద్దపీట వేస్తున్నారని అన్నారు అమీర్ పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శేషుకుమారి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర టీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో అమీర్ పేట్ డివిజన్ లోని సత్యం థియేటర్ దగ్గర మహిళా దినోత్సవ వేడుకలు టిఆర్ ఎస్ అమీర్ పేట్ డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి మహిళలు రాఖీ కట్టి కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల రక్షణ,భద్రత,సంరక్షణ కోసం ఎన్నో విధాలుగా మరియు ఎన్నో పథకాలు తీసుకువచ్చారన్నారు. మూడు రోజుల కార్యక్రమాలలో భాగంగా నేడు,రేపు కళ్యాణ లక్ష్మి, షాది ముబరక్,కే సీ ఆర్ కిట్ పొందిన లబ్ధిదారులను కలుస్తామని,కరోనా కష్ట సమయంలో ఎవ్వరూ బయటకి రాని పరిస్థితులలో ఆరోగ్య మహిళ సిబ్బంది ,డాక్టర్లు ఎంతో కృషి చేశారని తెలిపారు,వాళ్ళందరిని కలిసి సన్మానించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషు కుమారి తో పాటు,డివిజన్ అధ్యక్షుడు హనుమంతరావు,అశోక్ యాదవ్,మహిళా నాయకులు లక్ష్మి,శ్రీ లక్ష్మి,లలిత చౌహాన్,ఉమాదేవి, రాణి భాయి,జ్యోతి,తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ లోకి పలువురు చేరికలు కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, మార్చి 06 ( ప్రజాపాలన ప్రతినిధి): ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జగిత్యాల రూరల్ మండల పోరాండ్ల గ్రామానికి చెందిన మెడపట్ల శేఖర్, తోట తిరుపతి, రాజు, మారుతి, నక్క లచ్చన్న, మెడ పట్ల గంగారం, మేడి పట్ల లచ్చయ్య, చంద్రశేఖర్, మెడ పట్ల గంగరాజు, తోట మహేష్, తోట గంగాధర్, మెడ పట్లు అనిల్, మెడ పట్ల చంద్రయ్య, తోట శోభన్, మెడ పట్ల స్వామి, మెడ పట్ల పెద్ద గంగారం, తోట లచ్చయ్య,తోట రాజయ్య, మెడ పట్ల అశోక్, రాజయ్య, నక్క వెంకట రాజం, తోట శంకర్, తోట శేఖర్, మెడ పట్ల మహేష్, మెడ పట్ల లచ్చయ్య, మెడ పట్ల విజయ్, మెడ పట్ల రాజేష్, తోట మల్లేష్ సహా 30మంది కాంగ్రెస్ పార్టీ కిచెందిన నాయకులు, యువకులు తెరాస పార్టీ లో చేరగా వారిని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ టీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉద్యమంలో పనిచేసిన నాయకులు వివిధ కారణాల వల్ల పార్టీ కి దూరం అయినా మళ్ళీ సొంత పార్టీ లోకి రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అరె రవి, మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి గంగారెడ్డి, పడిగెల గంగారెడ్డి, తోట మహేష్ పటేల్, ఆరే తిరుపతి, నక్క హరీష్ నాయకులు, కార్యకర్తలు తదితులున్నారు.

## తల్లాడలో ఘనంగా వెంకటేశ్వర స్వామి ఊరేగింపు..



తల్లాడ, మార్చి 6 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ పట్టణంలో ఉన్న శ్రీ హనుమాన్ పద్మావతి సమేత వెంకటేశ్వర ఆలయంలో 19 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి వెంకటేశ్వరస్వామి వారిని తల్లాడ పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో స్వామివారిని ఉయ్యాలో కూర్చోబెట్టి భక్తులు చూస్తుండగా భజన కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం శేషగిరిరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. తల్లాడ లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నంబూరి నారాయణరావు, రాయల తిరుమలయ్య, అనుమోలు కృష్ణారావు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చిన్న భద్రయ్య, నేరెళ్ల చిన్న స్వామి, బాలకృష్ణ, అర్చకులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండూరులో రోడ్లను రిపేరు చేస్తాం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :రెండు సంవత్సరాల్లో తాండూర్ రోడ్లను బాగు చేస్తానని అదేవిధంగా కాలుష్యం నిర్మూలిస్తాం అని మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు పి రోహిత్ రెడ్డి అన్నారు తాండూర్ మున్సిపల్ పరిధిలోని తొమ్మిదో వార్డు లో జరిగిన మహిళా బంధు ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ వేడుకలు జరుపుకోవడం మహిళల అభివృద్ధికి నాంది అని అన్నారు మహిళల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దళిత 50% రిజర్వేషన్ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని చెప్పారు తాండూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దీప నర్సింలు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు పాఠశాల స్థాయి నుంచి వెళ్లి వరకు ప్రభుత్వమే అన్ని కార్యక్రమాలకు సాయం చేస్తూ కృషి చేస్తుందని చెప్పారు మహిళలు స్వయం ఉపాధి పథకం పెట్టి అభివృద్ధికి కోరారు కృషి చేయాలని కోరారు తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని పోలీసు విద్య రవాణా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు కౌన్సిలర్ విజయ మాట్లాడుతూ మహిళలు పుట్టినప్పటి నుండి వరకు అన్ని కార్యక్రమాలకు సాయం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి సాయం చేస్తూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజు గౌడ్ నరసింహారెడ్డి హనుమాన్ పాలకవర్గం చైర్మన్ సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో ఓం అష్టోత్తర యోగా పీట్ టీం గెలుపు



మంచిర్యాల బ్యూరో, మార్చి 6 , ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల యందు ఓం అష్టోత్తర యోగా పీట్, ఫిట్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ఓం అష్టోత్తర యోగా పీట్ టీం గెలిచి బహుమతి అందుకుంది. ఫిట్నెస్ టీం ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. బ్యాటింగ్లో వారు 10 ఓవర్ల మ్యాచ్ లో 89 పరుగులు చేయగా, ఓఅష్టోత్తర యోగా టీం తొమ్మిదవ ఓవర్లో 90 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో యోగా పీట్ గురూజీ గుండ విజయ్ కుమార్ ఆర్యా, యోగా పీట్ అధ్యక్షుడు ముక్త వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్,ఫిట్నెస్ సెంటర్ అధ్యక్షుడు కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్,ఇరుజట్ల సభ్యులు తదితర ఆడియన్స్ మహిళా ఆడియన్స్ పాల్గొన్నారు. విజయం అనంతరం ఇరుజట్లు ప్రతి ఆటను ఆటలాగా తీసుకొని ఎంజాయ్ చేయాలని తెలిపారు. విజయం అనంతరం ఓం అష్టోత్తర యోగా పీట్ సభ్యులు కప్ తో ఎంజాయ్ చేస్తూ,నృత్యాలు చేశారు.

## పల్లెల్లో భారతీయ జనతా పార్టీకి అద్భుత స్పందన వస్తుంది: కొండ హరీష్



బోనకల్, మార్చి 6 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని ఎన్నారై, బిజెపి యువనేత బీపీ నాయక్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి భారతీయ జనతా పార్టీ జిల్లా సంఘటన మరియు విస్తారక్ ప్రముఖ్ కొండా హరీష్ పాల్గొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కార్యకర్తల సమావేశం, కార్యకర్తల ఆత్మీయ పరామర్శలు, వ్యూహాలు ప్రతివ్యూహాలు పార్టీని ప్రతి గడపకు తీసుకెళ్లే విధంగా అనుసరించాల్సిన విధానాలు గూర్చి చర్చించడం జరిగింది. అలాగే పర్యటనలో పలు దేవాలయాలు సందర్శించి ఆధ్యాత్మికంగా కొంత సేపు గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, బోనకల్ గ్రామ అధ్యక్షులు గంగుల నాగయ్య, బీజేపీ యువ నాయకులు బీపీ నాయక్, గుగులోత్ నాగేశ్వరరావు, జంపాల రవి, తాళ్లూరి సురేష్, కారాంగుల మురళి, కాలసాని పరశురాం, మరీదు పరశురాముడు, ఏనుగు సుమన్ బాబు, రాజ్యలక్ష్మి, వెంకటరత్నం,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి పాదయాత్రలో పాల్గొన్న గాంధీ పదం కన్వీనర్, వైస్ ఎంపీపీ



బోనకల్, మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కు బోనకల్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ రమేష్, మధిర నియోజకవర్గ గాంధీ పదం కన్వీనర్ వి కోటేశ్వరరావు శనివారం ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్రలో పాల్గొని బోనకల్ మండలం లో ఉన్న పలు సమస్యలు వృద్ధాప్య పెన్షన్లు, వితంతు కొత్త పెన్షన్లు, డబల్ బెడ్రూమ్ ఇల్లు రాక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అదేవిధంగా బోనకల్ ఆర్ ఓ బి బ్రిడ్జి క్రింద గత కొన్ని సంవత్సరాలుగా బడ్డీ కొట్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల సమస్యలను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క దృష్టి కి తీసుకువెళ్లి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హొూమియో హాస్పిటల్ వాలంటీర్లకు వస్త్రసంచుల పంపిణి



మధిర మార్చి 6 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాల్టీ పరిధిలో ఆదివారం నాడు రామభక్త సీతయ్య కళాపరిషత్తు, మధిర అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీ కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి బాబ్ల ల ఆధ్వర్యంలో ఆత్కూరు బైపాస్ రోడ్ లోని శ్రీమతి కుందా సావిత్రి సేవా సమితిలో ప్రతి ఆదివారం నడుస్తున్న ఉచిత హొూమియో వైద్యశిబిరం నందు వాలంటీర్లుగా సేవలందిస్తున్న వారికి వస్త్ర సంచులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హొూమియో హాస్పిటల్ నిర్వాహకులు సంక్రాంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారించాల్సిన బాధ్యత మన అందరిదీ అని పేర్కొంటూ వస్త్ర సంచులు వాటినట్లయితే భావితరాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని తెలిపారు. కళారంగలోనే కాక సామాజిక రంగంలో విశేష సేవలు అందిస్తున్న పుతుంబాక, బాబ్ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హొూమియో హాస్పిటల్ వాలంటీర్లు బొగ్గవరపు హరీష్, చేదే శ్రీనివాస్,మోహన్, కడియాల కుటుంబరావు, సుగ్గల రామకృష్ణ, మేడేపల్లి శ్రీనివాసరావు, షేక్ ఖాసీం,అంచె హరీష్,చిన్నం రాజేశ్వరి, తాళ్లూరి రిషిత తదితరులు పాల్గొన్నారు.

## 37వ వార్డులో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్, మున్సిపల్ చైర్పర్సన్ డా.బోగ. శ్రావణి




జగిత్యాల, మార్చి, 06 ( ప్రజాపాలన ప్రతినిధి ): పట్టణంలో వివిధ వార్డులలో పట్టణ ప్రగతి మరియు వివిధ గ్రాంట్లతో 3.35 కోట్లతో మజూరు కాబడిన 63 పనులకు ఆదివారం 37వ వార్డులో సిసి డ్రైనేజి నిర్మాణం చేపట్టుటకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ. శ్రావణి ప్రవీణ్ భూమిపూజ చేసినారు. అనంతరం మహిళా దినోత్సవం ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా తక్షిలా స్కూల్ ఆవరణలో ముఖ్యమంత్రి కె.సి.ఆర్ చిత్ర పటానికి రాఖీ కట్టి అనంతరం పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లకు, అర్పిలకు చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వరూప రాణి, తెరాస పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, ప్రదాన కార్యదర్శి ఆనంద్ రావ్, గౌరవ కౌన్సిలర్లు, 37వ వార్డు అధ్యక్షుడు చెని నగేష్, కార్యదర్శి ఆడెపు సత్యం, నాయకులు అజ్జు, సాయి వరుణ్, ముకేష్ ఖన్నా, పర్వీన, మహేందర్, నవీన్, నరసింహా చారి, చెని అనిత, పేరాల రమేష్, తెరాస నాయకులు, డి.ఈ రాజేశ్వర్, ఏ.ఈ లు అయూబ్ ఖాన్, శరన్ తేజ, మున్సిపల్ సిబ్బంది, 37వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకీ అందుకే తప్పుకున్నారా?





గత కొంత కాలంగా ఒక హీరో సినిమా మరో హీరోకి వెళ్లడం.. బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడం జరుగుతోంది. అదే సమయంలో చేతులు మారిన కొన్ని చిత్రాలు డివైడ్ టాక్ ని దక్కించుకున్నవీ వుంటున్నాయి. తాజాగా ఓ సీనియర్ హీరో చేయాల్సిన సినిమా యంగ్ హీరో చేతికి వెళ్లింది. అదే ఆడవాళ్లు మీకు జోహార్లు. యంగ్ హీరో శర్వానంద్ నటించిన ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఇది. ఫ్యామిలీ ఆడియన్స్ని టార్గెట్ చేస్తూ రూపొందించిన ఈ మూవీ మార్చి 4న థియేటర్లలో విడుదలైంది. రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంపై రిలీజ్ కు ముందు నుంచి మంచి బజ్ క్రియేట్ అయింది. అయితే అది థియేటర్లకు వచ్చేసరికి డివైట్ టాక్ గా మారింది. గత కొంత కాలంగా ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లలో సందడి చేయడం లేదు. వారిని థియేటర్లకు రప్పించాలనే ఉద్దేశ్యంతో చక్కని ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని తెరకెక్కించారు దర్శకుడు కిషోర్ తిరుమల. అయితే ఆయన చేసిన ప్రయత్నం నూటికి నూరు శాతం ఫలించినట్టుగా కనిపించడం లేదని ఎంచుకున్న పాయింట్ డీవేట్ కావడంతో శర్వా భారీ అంచనాలు పెట్టుకున్న ఈ మూవీకి డివైడ్ టాక్ ఎదురైందని చెప్పుకుంటున్నారు. ఇదిలా వుంటే ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన టాక్ ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ చేయాలంటే ఇప్పుడున్న ఏకైక హీరో విక్టరీ వెంకటేష్ మాత్రమే. ఆయన ఫ్యామిలీ ఆడియన్స్ ని దృష్టిలో పెట్టుకుని చేసిన చాలా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాల్ని సాధించాయి. ఆడవాళ్లు మీకు జోహార్లు చిత్రాన్ని ఆయన చేసి వుంటే ఎలా వుండేదో అని ఇండస్ట్రీ వర్గాలు అనుకుంటున్నాయట. ముందు ఈ చిత్రాన్ని కిషోర్ తిరుమల విక్టరీ వెంకటేష్ తో చేయాలనుకున్నారు. నిత్యామీనన్ హీరోయిన్. నారాయణ్ దాస్ నారంగ్ పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. అయితే అప్పటికే వెంకటేష్ పెళ్లి కాని ప్రసాద్ తరహా పాత్రలో మల్లీశర్వరి చిత్రం చేసి వుండటంతో ఈ ప్రాజెక్ట్ ని తిరస్కరించి వుండవచ్చిని. అదే కథకు మార్పులు చేసిన కిషోర్ తిరుమల యంగ్ హీరో శర్వానంద్ కు వినిపించి సినిమా చేశారని అయితే ఈ పాయింట్ తో విక్టరీ వెంకటేష్ సినిమా చేసి వుంటే ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు వచ్చేవారని. అభిమానులతో పాటు ట్రేడ్ వర్గాలు అంటున్నాయట. విక్టరీ వెంకటేష్ తో పాటు శర్వానంద్ కు ఫ్యామిలీ ఆడియన్స్ లో మంచి ఫాలోయింగ్ వుంది. అయితే అది ఈ సినిమా విషయంలో ఫలితాల్ని అందించకపోవడానికి ప్రధాన కారణం ఎంచుకున్న కథని సరిగా ప్రజెంట్ చేయకపోవడమేనని అనుకున్న విధంగా తెరపైకి తీసుకొచ్చివుంటే బాగుండేదని చెబుతున్నారట.

## ఆహా" లో రికార్డులు బద్దలుగొడ్తున్న "డీజే టిల్లు".!





రీసెంట్ గా టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గరకి వచ్చి సాలిడ్ హిట్స్ గా నిలిచిన చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా యంగ్ బ్యూటీ నేహా శెట్టి హీరోయిన్ గా నటించిన చిత్రం "డీజే టిల్లు" కూడా ఒకటి. దర్శకుడు విమల్ కృష్ణ తెరకెక్కించిన ఈ క్రేజీ ఫన్ రైడ్ ట్రైలర్ తర్వాత నుంచి మంచి బజ్ ను సెట్ చేసుకొని రిలీజ్ అయ్యింది. మరి ఇలా అవ్వడంతోనే ఓవర్సీస్ సహా తెలుగు రాష్ట్రాల్లో అదిరే వసూళ్లను రాబట్టి హిట్ గా నిలిచింది. మరి ఫైనల్ రన్ లో మంచి లాభాలను అందించిన ఈ సినిమా రీసెంట్ గా ప్రముఖ స్ట్రీమింగ్ యాప్ ఆహా లో స్ట్రీమింగ్ కి వచ్చి అక్కడ కూడా సత్తా చాటుతున్నట్టుగా వారు తెలియజేస్తున్నారు. ఈ సినిమా ఆహా లో రావడంతోనే కేవలం 48 గంటల్లో 100 మిలియన్ కి పైగా నిముషాలు స్ట్రీమ్ అయ్యి రికార్డు రెస్పాన్స్ అందుకున్నట్టుగా తెలియజేసారు. దీనితో చిత్ర యూనిట్ మరియు ఆహా వారు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పవన్ వెంట బన్నీ హింట్ ఇచ్చేసాడుగా!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటించిన భీమ్లా నాయక్ బ్లాక్ బస్టర్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్ల సునామీ సృష్టిస్తుంది. దాదాపు ఐదారేళ్ల తర్వాత పవన్ కి దక్కిన సక్సెస్ ఇది. దీంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేవ్. పవన్ వెంట ఎవరున్నా? లేక పోయినా అభిమానులం మేమున్నామంటూ భీమ్లా నాయక్ ని ఆదరించడంలో కీలక పాత్ర పోషించారు. మూడు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లో చేరిందంటే పవన్ క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో అర్ధమవుతుంది. అయితే ఈ సినిమా గురించి మెగా ఫ్యామిలీ హీరోలెవరు స్పందించలేదు. ఆఫ్యామిలీ హీరోలు సినిమా చూసారా? లేదా? అన్నది తెలియదు గానీ అల్లు వారి కుటుంబం నుంచి మాతంరం స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కుటుంబ సమేతంగా ఏఎంబీ మాల్ లో సినిమా చూసొచ్చారు. సినిమా రిలీజ్ అయిన మరుసటి రోజే బన్నీ ఆ పని చేసి పవన్ అభిమానుల మనసు దొచారు. దీంతో బన్నీ సినిమా గురించి ఏదో ఒక ట్వీట్ చేస్తారని ప్రేక్షకాభిమానులు ఎంతో అంతా ఆశపడ్డారు. బాలయ్య అఖండ సినిమా చూసొచ్చి బన్నీ ఓ రేంజ్ లో ట్వీట్ చేసారు. అలాగే సూపర్ స్టార్ మహేష్ సైతం భీమ్లా నాయక్ టీమ్ ని ట్విటర్లో విష్ చేసారు. ఈ నేపథ్యంలో బన్నీ భీమ్లా నాయక్ గురించి తన రివ్యూ కచ్చితంగా ఉంటుందని కొన్ని రోజుల పాటు అభిమానులు వెయిట్ చేసారు. కానీ ఇప్పటివరకూ అలాంటి సీన్ చోటు చేసుకోలేదు. ఇక జరగదని దాదాపు ఓ అంచనాకి వచ్చేసారు. దీంతో మెగా- అల్లు కుటుంబాల మధ్య వైరం ఏదో ఉందనే ప్రచారం మళ్లీ మొదలైంది. పవన్ అభిమానులకు- బన్నీ అభిమానులకు మొదట ఇనుంచి పొసగని సంగతి తెలిసిందే. సోషల్ మీడియా వేదికగా ఒకర్ని ఒకరు దూషించుకున్నారు. మెగా ఫ్యామిలీ హీరోలు ఆ విషయంలో ఎంత సర్ది చెప్పే ప్రయత్నం చేసినా అవి ప్రయత్నాలుగానే మిగిలిపోతున్నాయి. ఆ క్షణం కామ్ గా ఉన్నా మళ్లీ ఏదో రూపంలో వైరం తెరపైకి వస్తోంది. అభిమానుల మధ్య అలాంటి అసమానతల్ని తొలగించడానికే బన్నీ భీమ్లా నాయక్ షోకి వెళ్లారంటూ కొంత మంది అభిప్రాయపడుతున్నారు. రివ్యూ ఇవ్వడం.. ఇవ్వకపోవడం అన్నది అతని వ్యక్తిగత అభిప్రాయమని.. అంత మాత్రాన ఏదో ఉందని భూతద్దం పెట్టి చూడటం సబబు కాదనే వాదన వినిపిస్తోంది. పవన్ ని అభిమానించకపోతే బన్నీ ఎందుకు ఫ్యామిలీతో సినిమాకి వెళ్లారని అభిప్రాయపడుతున్నారు విశ్లేషకులు. మెగా ఫ్యామిలీ హీరోలు భీమ్లా నాయక్ చూడకపోయినా అల్లు కుటుంబం నుంచి బన్నీ చూసి రావడం హర్షించదగ్గ విషయమే కదా. ఆ రకంగా పవన్ వెంట నేను ఉన్నాను అన్న బలమైన సంకేతాన్ని బన్నీ పంపించినట్లు అయింది.

## తెరపై మళ్లీ దేవుడిగా బాలయ్య!



తెలుగు ప్రేక్షకులు మొదటి నుంచి కూడా పౌరాణికాలను ఎంతగానో ఆదరిస్తూ వస్తున్నారు. పౌరాణికాలలో ప్రధానమైన నాయకుడిగా భగవంతుడే కనిపిస్తాడు. దేవుడు పాత్రలో కనిపించే కథానాయకుడిని చూడగానే ప్రేక్షకులకు భక్తి భావం కలగాలి. అలా కలగాలంటే రూపం ... వేషధారణ .. డైలాగ్ డెలివరీ .. నడక పరంగా వైవిధ్యాన్ని ప్రదర్శించాలి. అద్భుతమైన హావభావాలాను పలికించడంలో వైవిధ్యాన్ని కనబరచాలి. అలాంటి ఒక ఆవిష్కరణ కారణంగానే ఎన్టీ రామారావు ప్రేక్షకుల గుండెల్లో శాశ్వతమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. రామారావు తరువాత ఆయన వారసుడిగా దేవుడి పాత్రలు చేయడంలో బాలకృష్ణ శభాష్ అనిపించుకున్నారు. శ్రీరాముడిగా .. శ్రీకృష్ణుడిగా ప్రేక్షకులను అలరించారు. అయితే ఇప్పుడు ట్రెండ్ మారిపోయింది. పౌరాణికాలు చేయడం మరింత ఖర్చుతో కూడిన పనిగా మారిపోయింది. సాంఘిక చిత్రాలలోనే కథా పరంగా అప్పుడప్పుడు దేవుడి పాత్రలు తెరపైకి వస్తున్నాయి. దేవుడిని కూడా మోడ్రన్ గా చూపించడం మొదలైంది. ఇలా చూపించినా ప్రేక్షకులు ఆదరిస్తారనడానికి 'గోపాల గోపాల' విజయం నిదర్శనంగా నిలిచింది. ఈ సినిమాలో పవన్ కల్యాణ్ ని కృష్ణుడి పాత్రలో మోడ్రన్ గా చూపించారు. దేవుడిగా ఆయన సూటు .. బూటు వేసినా బుల్లెట్ నడిపినా ప్రేక్షకులు సక్సెస్ ను తీసుకొచ్చి చేతుల్లో పెట్టారు. అలాంటి ఒక మోడ్రన్ దేవుడి పాత్రలో పవన్ మరోసారి కనిపించనున్నాడని అంటున్నారు. అందుకు సంబంధించిన ప్రాజెక్టు ఒకటి పట్టాలెక్కడానికి తగిన సన్నాహాలు చేసుకుంటోంది. ఇక తాజాగా ఒక రీమేక్ కోసం బాలకృష్ణను అలాంటి ఒక పాత్ర కోసం అడిగారట. ఒక సాంఘిక చిత్రంలో దేవుడి పాత్ర కోసం ఆయనను సంప్రదించినట్టుగా తెలుస్తోంది. అయితే బాలకృష్ణ ఇంతవరకూ పౌరాణికాలలో దేవుడిగా కనిపించారుగానీ సాంఘికాలలో ఆ తరహా పాత్రలు చేయలేదు. అలాంటి పాత్రలను ఆయన సీరియస్ గా తీసుకుని చేశారుగానీ సాంఘికాలలో అలా కనిపించడానికి ప్రయత్నించలేదు. ఈ నేపథ్యంలో ఆయన అలా చేయడానికి ఒప్పుకుంటారా లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. దేవుడి పాత్రలు చేయాలంటే అందుకు ఒక ప్రత్యేకమైన ఇమేజ్ ఉండాలి .. అప్పుడే ప్రేక్షకులు అంగీకరిస్తారు .. లేదంటే తిరస్కరిస్తారు. అలాంటి ఇమేజ్ బాలయ్యకి ఉంది. కాకపోతే ఆయన ఒప్పుకుంటారా లేదా అనేది చూడాలి.

## 90 ఏళ్లనాటి సుందరాన్ని 2022లో చూస్తాం!



నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో అంటే సుందరానికి చిత్రం తెరకెక్కుతోన్నసంగతి తెలిసిందే. ఇందులో సుందరానికి జోడీగా మలయాళం బ్యూటీ నజ్రియా నజీమ్ నటిస్తుంది. చిత్రీకరణ పూర్తిచేసుకున్న సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇందులో నాని బ్రాహ్మణ యువకుడి పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా సినిమాకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్ డేట్స్ రివీల్ అయ్యాయి. హైదరాబాద్ లో ని ఓ పాతకాలపు ఇంట్లో సగం షూటింగ్ పూర్తిచేసారు. వెస్ట్ మారేడు పల్లిలోని ఉన్న 90 ఏళ్ల కాలం పరిస్థితులకు అనుగుణంగా ఇంటికి మేకోవర్ చేసారు. సన్నివేశాలు వాస్తవంగా ప్రామాణికంగా ఉండాలని దర్శకుడు ఆ కాలం నాటికి వెళ్లినట్లు తెలుస్తోంది. దాదాపు నెల రోజుల పాటు షూటింగ్ ఇదే ఇంట్లో చేసారు. 40-50 శాతం షూటింగ్ ఇక్కడే చేసారుట. నాని సహా సినిమాలో కీలకమైన నటీనటులపై ఆ ఇంట్లోనే సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఇంటి మేకోవర్ కోసం యూనిట్ బాగానే శ్రమించింది. ప్రొడక్షన్ డిజైనర్ లతా నాయుడు కంటున్యూటీ సన్నివేశాల కోసం ప్రత్యేకంగా కొన్నిసెట్లను సైతం సిద్ధంచేయడం.. ఆర్ట్ వర్క్ లో కీలకపాత్ర పోషించారు. కోవిడ్ కారణంగా కొంత ఇబ్బంది ఎదురైనప్పటికీ షూట్ విషయంలో ఎక్కడా రాజీ పడలేదుని తెలుస్తోంది. దశల వారీగా ఇదే ఇంట్లో షూటింగ్ చేసారు. అంటే సుందరం ఎంత పాత మనిషిగా కనిపిస్తాడో ఊహించొచ్చు. 90 ఏళ్ల నాటి సుందరాన్ని తెరపై 2022లో చూడబోతున్నాం. ఆ ఇంటి కోసం దాదాపు మూడు నెలలు పాటు టీమ్ అన్వేషించగా దొరికిందిట. సుందరం కథకి..పాత్రకి ఆ ఇల్లు అయితేనే పక్కాగా సూటవుతుందని భావించి 90 ఏళ్లు వెనక్కి వెళ్లినట్లు తెలుస్తోంది. షూటింగ్ మొదటి రోజున నాని ఆ ఇంటిని చూసి పర్ఫెక్ట్ ఛాయిస్ అని భావించాడుట. సినిమాలో ఆ ఇల్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని టీమ్ చెబుతుంది. మరి ఆ ప్రత్యేకత ఎంత సర్ ప్రైజ్ గా ఉటుందో తెలియాలంటే జూన్ 10 వరకూ వెయిట్చేయాల్సిందే. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రోమో కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

## ప్రభాస్ సినిమాకి టైటిల్ మారనుందా.?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా లేటెస్ట్ మరియు పలు భారీ ప్రాజెక్ట్ లలో ఆల్రెడీ అనౌన్స్ కాబడినవి కొన్ని ఉండగా ఇంకా అనౌన్స్ కావాల్సినవి కూడా కొన్ని ఉన్నాయి. అయితే ఈ భారీ సినిమాల్లో అనౌన్స్ కావాల్సిన లిస్ట్ లో దర్శకుడు మారుతీ తో ప్లాన్ చేసిన ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ కూడా ఒకటి ఉంది. కామెడీ మరియు హార్రర్ బ్యాక్ డ్రాప్ లో చాలా కాలం తర్వాత ఒక సాలిడ్ ఎంటర్టైనర్ గా ప్రభాస్ కావాలని చేస్తున్న ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ ఇది. అయితే ఈ సినిమాకే మేకర్స్ టైటిల్ ని మార్చాలని చూస్తున్నారట. ఇది వరకే ఈ సినిమాకి గాను "రాజా డీలక్స్" అనే టైటిల్ ని ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఇప్పుడు ఈ టైటిల్ ని మార్చాలని ఫిక్స్ అయ్యినట్టు తెలుస్తుంది. ప్రస్తుతం బయటకి వచ్చిన టైటిల్ కి అంత రెస్పాన్స్ లేకపోవడం వలనో ఏమో గాని ప్రస్తుతం అయితే ఈ టైటిల్ ని మార్చాలని అనుకుంటున్నట్టు టాక్. మరి దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది.


PAY BACK TO SOCIETY — SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs — Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989